TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

ఎడిటర్ పి. రాజేష్

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam సంపుటి : 2 సంచిక : 77 పేజీలు : 8 శుక్రవారం 16 ఆగస్టు 2024 వెల : 4/-

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను..

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక నెట్వర్క్ ఇంచార్జ్
పి.వెంకటేష్
9949360937,9100900931

## ఊసరవెల్లులు రాజ్యం నడిపితే
# తొండలు, ఉడతలే వస్తాయి

- అది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్‌లెస్ క్యాలెండర్
- కేసీఆర్ ఉన్నప్పుడు కరెంటు పోతే వార్త.. రేవంత్ రెడ్డి వచ్చినంక కరెంటు ఉంటే వార్త అన్నట్లు తయారైంది
- రాష్ట్రంలో మళ్లీ మోటార్లు కాలడం, ట్రాన్స్‌ఫార్మర్లు పేలడం మొదలైంది
- ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతోనే ఓడిపోయాం
- దేశ రాజకీయాలను చూస్తే పదేళ్లకు మించి మూడోసారి కూడా అధికారంలోకి రావడం కష్టతరమైనది
- రాష్ట్రంలో ఇప్పుడు ఎవరి కుటుంబ పాలన నడుస్తోంది..
- కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు

హైదరాబాద్

కాంగ్రెస్ సర్కార్ రూ.2 లక్షల రైతు రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు ఆరోపించారు. రుణమాఫీ సంపూర్ణంగా చేయనందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రానికి రాలేదని విమర్శించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు నుంచి ఎప్పుడైనా తీర్పు రావొచ్చని తెలిపారు. మైసూర్ బజ్జీలో మైసూర్ ఉండదనేది ఎంత వాస్తవమో, జాబ్ క్యాలెండర్లో జాబ్స్ ఉంటాయనేది అంతే నిజమని సెటైర్లు వేశారు. ఆగస్టు 15లోపు - మిగతా3లో






## డీఎంకే పార్టీలో భారీగా మార్పులు

- 2 నియోజకవర్గాలకు ఓ జిల్లా కార్యదర్శి
- ప్రస్తుతం డీఎంకే సంస్థాగత పరంగా 72 జిల్లాల కార్యదర్శులు
- రెండు శాసనసభ నియోజకవర్గాలకు ఓ జిల్లా కార్యదర్శి చొప్పున 117 జిల్లా కార్యదర్శులను నియమించేందుకు అధిష్టానం వ్యూహరచన

## అందరి శ్రేయస్సే
# మా లక్ష్యం

- పదేళ్లుగా తెలంగాణ కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్ధరించడమే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత
- పాలకులు తప్పు చేస్తే నిలదీసే స్వేచ్ఛ తెలంగాణలో ఉందన్నారు.
- పరిపాలనలో లోటుపాట్లు ఉంటే సూచనలు, సలహాలు స్వీకరించే సౌలభ్యం కల్పించామని
- మెజారిటీ వర్గాల ప్రయోజనాలే ప్రామాణికంగా పాలన చేస్తున్నాం
- ఇంతటి వ్యవస్థలో లోటు పాట్లు ఉండొచ్చు
- మా నిర్ణయాలలో తప్పు జరిగితే సరిదిద్దుకుంటున్నాం
- స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్

పదేళ్లుగా తెలంగాణ కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్ధరించడమే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యతగా భావించామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. గోల్కొండకోట వద్ద ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి ప్రసగించారు. పాలకులు తప్పు చేస్తే నిలదీసే స్వేచ్ఛ తెలంగాణలో ఉందన్నారు. పరిపాలనలో లోటుపాట్లు ఉంటే సూచనలు, సలహాలు స్వీకరించే సౌలభ్యం కల్పించామని తెలిపారు. ప్రతి నిర్ణయంలో ప్రజా హితాన్ని చూస్తున్నామని... లోతైన సమీక్షలతో మంచి చెడులను విశ్లేషించామన్నారు. మెజారిటీ వర్గాల ప్రయోజనాలే ప్రామాణికంగా పాలన చేస్తున్నామని.. ఇంతటి వ్యవస్థలో లోటు పాట్లు ఉండొచ్చుని... మా నిర్ణయాలలో తప్పు జరిగితే - మిగతా3లో



## జమ్మూ కశ్మీర్ డీజీపీగా
# నళిన్ ప్రభాత్

- అక్టోబర్ 1న డీజీపీగా బాధ్యతలు..
- ఆదేశాలు జారీ అయిన నాటి నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఆయన జమ్మూ కశ్మీర్ స్పెషల్ డైరెక్టర్ జనరల్‌గా కొనసాగుతారు
- ఆ రాష్ట్ర ప్రస్తుత డీజీపీ ఆర్ ఆర్ స్వైన్.. సెప్టెంబర్ 30వ తేదీన రిటైర్ కానున్నారు.
- 1992 బ్యాచ్ ఐపీఎస్ నళీని ప్రభాత్ ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన అధికారి.

# బోగస్ మాటల కేసీఆర్



- పదేళ్ల అధికారంలో ఉండి కేసీఆర్, హరీశ్‌రావు సీతారామ ప్రాజెక్టు డీపీఆరే ఇవ్వలేదు
- కమీషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదు
- స్వాతంత్ర దినోత్సవం నాడే ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది
- "ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు నిధుల కోసం ఒత్తిడి చేస్తే నేను మిగతా జిల్లాల గురించి కూడా ఆలోచిస్తున్నా
- ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా నిధుల కేటాయింపులో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం
- సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

భద్రాద్రి కొత్తగూడెం

సీతారామ ప్రాజెక్ట్‌పై మాజీ సీఎం కేసీఆర్ మాజీ మంత్రి హరీశ్ రావు బోగస్ మాటలు చెబుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగూడెంలోని సీతారామ ప్రాజెక్టుని మంత్రుల సమక్షంలో ఆయన ప్రారంభించారు. అనంతరం సీతారామ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. తొలి పంప్‌హౌస్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురంలో మూడో పంప్ హౌస్‌ను మంత్రి భట్టి విక్రమార్క స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. పదేళ్ళ అధికారంలో ఉండి కేసీఆర్, హరీశ్‌రావు సీతారామ ప్రాజెక్టు డీపీఆరే ఇవ్వలేదని.. కమీషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదని రేవంత్ ఆరోపించారు. స్వాతంత్ర దినోత్సవం నాడే ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్ట్‌ను - మిగతా3లో



# గృహజ్యోతికి మళ్లీ దరఖాస్తులు!

- అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చాలన్న ఉద్దేశంతో మరోసారి దరఖాస్తులను తీసుకోవాలని ప్రభుత్వ యోచన
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశాలు జారీ
- అర్హత ఉన్నప్పటికీ గతంలో దరఖాస్తులు చేయనివారి నుంచి అప్లికేషన్లు తీసుకోవాల్సిందిగా ఆయన దిశానిర్దేశం
- రాజకీయ కారణాలు, ఇతర సాంకేతిక ఇబ్బందులు వల్ల అనేక మంది దరఖాస్తు చేయలేని పరిస్థితి ఏర్పడింది. అటువంటి వారికి అవకాశం

- భారత్ ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకం
- హర్ ఘర్ తిరంగా వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి
- దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందాం
- భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలి
- తయారీరంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ని తీర్చిదిద్దాలి
- ప్రపంచానికే అన్నంపెట్టే స్థాయికి భారత్ ఎదగాలి
- గత పదేళ్లలో దాదాపు లక్ష వరకు మెడికల్ సీట్లు పెంచాం
- మెడికల్ కాలేజీల్లో అదనంగా 75 వేల సీట్లు కల్పిస్తాం

## వికసిత భారత్
# మనందరి లక్ష్యం

దేశం కోసం జీవితాలను పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని.. ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉందననారు. భారత్ ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని.. శతాబ్దాల తరబడి దేశం బానిసత్వంలో మగ్గిందన్నారు. స్వాతంత్ర్యం కోసం ఆనాడు 40కోట్లమంది ప్రజలు పోరాడారని.. ఇప్పుడు దేశ జనాభా 140 కోట్లకు పెరిగిందని చెప్పారు. ఈ 140కోట్ల జనం కలలను సాకారం చేయాల్సి ఉందన్నారు

-2లో



# వికసిత భారత్ మనందరి లక్ష్యం

**న్యూఢిల్లీ :** భారత దేశ ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన జాతినుద్దేశించి ప్రసంగించారు. దేశ పౌరులకు ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత మాట్లాడుతూ.. హర్ ఘర్ తిరంగా వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామని పిలుపునిచ్చారు. దేశం కోసం జీవితాలను పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని.. ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉందననారు. భారత్ ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని.. శతాబ్దాల తరబడి దేశం బానిసత్వంలో మగ్గిందన్నారు. స్వాతంత్ర్యం కోసం ఆనాడు 40కోట్లమంది ప్రజలు పోరాడారని.. ఇప్పుడు దేశ జనాభా 140 కోట్లకు పెరిగిందని చెప్పారు. ఈ 140కోట్ల జనం కలలను సాకారం చేయాల్సి ఉందన్నారు. ఇందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలన్నారు. కొన్నేళ్లుగా విపత్తులు దేశాన్ని ఇబ్బందిపెట్టాయని.. విపత్తు బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలిపారు.



**వికసిత భారత్ మనందరి లక్ష్యం**

2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని ప్రధాని తెలిపారు. భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలని.. తయారీరంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ని తీర్చిదిద్దాలన్నారు. ప్రపంచానికే అన్నంపెట్టే స్థాయికి భారత్ ఎదగాలని.. దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమన్నారు. న్యాయవ్యవస్థలో సంస్కరణలు అవసరమని అభిప్రాయపడ్డారు. అంతరిక్షంలో భారత స్పేస్‌స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని చెప్పారు. వికసిత భారత్ 2047 నినాదం 140కోట్ల మంది కలల తీర్మానమని.. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలన్నారు. వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహమని.. వోకల్ ఫర్ లోకల్ నినాదం ఆర్థిక వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చిందని చెప్పారు.

సర్జికల్ స్ట్రయిక్స్‌ను ప్రజలు స్మరించుకుంటున్నారు

సర్జికల్ స్ట్రయిక్స్‌ను దేశ ప్రజలు సగర్వంగా స్మరించుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అభివృద్ధి బ్లూప్రింట్‌గా సంస్కరణలు తీసుకువస్తున్నామని.. నేషన్ ఫస్ట్.. రాష్ట్ర్ హిత్ సుప్రీం సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. బ్యాంకింగ్ రంగంలో ఎన్నో సంస్కరణలు అమలు చేశామని తెలిపారు. భారత బ్యాంకింగ్ వ్యవస్థ ప్రపంచంలోనే బలమైందని.. జల్‌జీవన్ మిషన్ ద్వారా 15కోట్ల మందికి లబ్ధి చేకూరిందన్నారు. భారత్ చిరుధాన్యాలు ప్రపంచంలోని అందరికీ చేరాలని.. భారీ సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పం తీసుకుందన్నారు. దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు చేస్తున్నామని.. ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. యువతకు నూతన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

**కొత్తగా 75 వేల మెడికల్ సీట్లు**

వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో అదనంగా 75 వేల సీట్లు కల్పిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఎర్రకోట మీదుగా స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం ఇచ్చిన ఆయన ఈ ప్రకటన చేశారు. దేశవ్యాప్తంగా హెల్త్‌కేర్ రంగంలో సిబ్బంది కొరత ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ సమస్య తీర్చాలని ప్రభుత్వం ముందుకి ఎన్నో డిమాండ్‌లు వచ్చాయి. ఈ క్రమంలోనే మోదీ చేసిన ప్రకటన కీలకంగా మారింది. అడ్మిషన్‌ల కోసం ఎంతో డబ్బు ఖర్చు చేసి సీట్ రాక ఇబ్బంది పడుతున్న విద్యార్థులను ఉద్దేశించి ఈ ప్రకటన చేశారు మోదీ. ఇకపై ఈ ఇబ్బంది లేకుండా చూసుకుంటామని అన్నారు. గత పదేళ్లలో దాదాపు లక్ష వరకూ మెడికల్ సీట్‌లు పెంచామని స్పష్టం చేశారు. అయినా..ఏటా కనీసం 25 వేల మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లి అక్కడ మెడిసిన్ చదువుతున్నారని అన్నారు. ఈ సమస్య లేకుండా వచ్చే ఐదేళ్లలో మెడికల్ సీట్‌లు పెంచాలని నిర్ణయించుకున్నట్టు వెల్లడించారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ 88% మేర మెడికల్ కాలేజ్‌ల సంఖ్య పెరిగినట్టు ఆరోగ్యశాఖ వెల్లడించింది. 2014లో 387గా ఉన్న కాలేజీల సంఖ్య ఇప్పుడు 731కి పెరిగిందని స్పష్టం చేసింది. హాస్పిటల్స్ సంఖ్యనీ పెంచనున్నట్టు ఇప్పటికే మోదీ సర్కార్ ప్రకటించింది. అందుకోసం బడ్జెట్‌లో రూ.90 వేల కోట్ల నిధులు కేటాయించింది. ఇటీవల నీట్ పేపర్ లీక్ వ్యవహారంతో మెడికల్ సీట్‌ల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అడ్మిషన్‌ల కోసం అడ్డదారులు తొక్కుతున్నారన్న వాదనలు వినిపించాయి. ఇదంతా సీట్ల సంఖ్య తక్కువగా ఉండడం వల్ల జరిగిందని వాదించిన వాళ్లూ ఉన్నారు. ఇప్పటికే ఈ కేసుని సీబీఐ విచారిస్తోంది. ఇకపై ఎప్పుడూ ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే...సీట్‌ల సంఖ్య పెంచడం సంగతి సరే మరి అక్కడ భద్రత సంగతేంటని ప్రశ్నిస్తున్నారు కొందరు నెటిజన్లు. కోల్‌కత్తాలో ట్రైనీ డాక్టర్ అత్యంత దారుణంగా అత్యాచారానికి గురై ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. రాజకీయంగానూ పెద్ద దుమారమే రేపింది. ముఖ్యంగా ఆమెపై అత్యాచారం జరిగిన తీరు అందరికీ తీవ్ర ఆగ్రహం కలిగిస్తోంది. అంత పాశవికంగా ప్రవర్తించిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ దేశవ్యాప్తంగా డాక్టర్‌లు నినదిస్తున్నారు. మహిళా భద్రత సంగతేంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు మోదీ చేసిన ప్రకటనతో "మెడికల్ సీట్‌లు పెంచడం కాదు. కాలేజీల్లో భద్రత పెంచండి" అని సోషల్ మీడియాలో కొందరు పోస్ట్‌లు పెడుతున్నారు. "సీట్‌లు పెంచి ఏం లాభం..? ఇలాంటి దారుణాలు జరగాలనేనా" అని ఘాటుగా స్పందిస్తున్నారు. "వైద్య విద్యను అంత ఖరీదు చేసేసి సీట్‌లు పెంచితే ఎవరికి ఉపయోగం" అని ఇంకొందరు వాదిస్తున్నారు.

**ఆకాశమే హద్దుగా ఎదుగుదాం**

మూడవసారి దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇచ్చిన ప్రజలకు మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. దేశంలో 60 ఏళ్ల తర్వాత వరుసగా మూడోసారి దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఒక పార్టీకి ప్రజలు కల్పించారని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదాల్లో తనకు ఒకే ఒక సందేశం కనిపిస్తోందన్నారు. ప్రతి వ్యక్తికి సేవ, ప్రతి కుటుంబానికి సేవ, ప్రతి ప్రాంతానికి సేవ చేస్తూ అభివృద్ధిలో కొత్త శిఖరాలు చేరుకోవాలనే సందేశం ప్రజలు ఇచ్చారన్నారు. ఇలాంటి తీర్పు ఇచ్చిన ప్రజలకు తాను కృతజ్ఞత తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు మోదీ. ప్రతి పని, సౌకర్యం కోసం ప్రభుత్వానికి చేయి చాచే పని లేదన్నారు ప్రధాని మోదీ. నేడు ప్రభుత్వం ఇంటింటికీ కుళాయి నీరు, గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తోంది. ఇవి చిన్నచిన్నవే అయినా ప్రపంచ దేశాల్లో భారతదేశ ప్రతిష్ట పెరిగిందన్నారు. 2947నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా మార్చేందుకు సూచనలు చేయాలని ప్రజలను కోరారు మోదీ. ఇప్పటికే వచ్చిన సూచనలు మన పౌరుల కలలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తున్నాయన్నారు. కొంతమంది భారతదేశాన్ని నైపుణ్యాల రాజధానిగా మార్చాలని సూచించారని పేర్కొన్నారు. మరికొందరు భారతదేశం తయారీ కేంద్రాలు కావాలని అన్నారు. దేశం స్వావలంబన సాధించాలని, గ్రీన్‌ఫీల్డ్ నగరాలు నిర్మించాలి, భారతదేశం సొంతగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలి ఇలా చాలా సూచనలు ప్రజలు చేశారు. వీటి కోసం మరింత కష్టపడి పని చేస్తామన్నారు. దేశ ప్రజలు చాలా ఆకాంక్షలతో ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు. ప్రతి రంగంలో పనిని వేగవంతం చేయడంపై దృష్టి పెట్టామన్నారు. మార్పు కోసం అవసరమైన మౌలిక సదుపాయాలపై పని చేద్దామన్నారు. పౌరుల మౌలిక వసతులు పటిష్టం చేయాలని అభిప్రాయపడ్డారు. దీనివల్ల ప్రజల ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. గత దశాబ్ద కాలంలో రోడ్లు, రైల్వేలు, హైవేలు, పాఠశాలలు,కళాశాలలు, ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, రెండు లక్షల పంచాయతీలకు ఆప్టికల్ ఫైబర్, నాలుగు కోట్ల పక్కా ఇళ్ల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలు కల్పించామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశ ప్రజల కోసం అవసరం లేని 1500కు పైగా చట్టాలు రద్దు చేశామని గుర్తు చేశారు. చిన్న చిన్న తప్పులకే జైల్లో పెట్టే చట్టాలు రద్దు అయ్యాయని వివరించారు. క్రిమినల్ లా మార్చామన్నారు. ఈజ్ ఆఫ్ లివింగ్ మిషన్ దిశగా అడుగులు వేయడానికి సహాయం చేయమని ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు. అంతరిక్ష రంగమే మనతో ముడిపడి ఉన్న భవిష్యత్తు అని మోదీ అన్నారు. అంతరిక్ష పరిశోధన రంగంలో చాలా మెరుగుపడ్డామన్నారు. వందలాది స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు. భారతదేశాన్ని బలోపేతం చేయడంలో ఈ అంతరిక్ష రంగం ముఖ్యమైందిగా అభివర్ణించారు. నేడు ప్రైవేట్ ఉపగ్రహాలు, రాకెట్లను ప్రయోగిస్తున్నారు. మన విధానం, ఉద్దేశాలు సరైనవి అయితే కచ్చితంగా మంచి ఫలితాలు లభిస్తాయని అన్నాకుతమపై నమ్మకంతో బాధ్యతల అప్పగించినప్పుడు భారీ సంస్కరణలు చేపట్టాం. మేము కేవలం చప్పట్లు కొట్టడం కోసం కాకుండా మార్పు కోసం సంస్కరణలు ఎంచుకున్నాం. బలవంతంగా సంస్కరణలు అణలు చేయడం లేదు, కానీ బలోపేతం చేయడానికి అమలు చేస్తున్నాం. రాజకీయాల కోసం సంస్కరించడంలేదు. భారతదేశం గొప్పగా మారాలనే సంకల్పంతో అడుగులు వేస్తున్నామన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాహుల్‌కు వెనుక సీటు కేటాయింపు.. మండిపడిన కాంగ్రెస్



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అవమానించారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. చివరి నుంచి రెండో వరుసలో ఒలింపిక్ క్రీడాకారుల మధ్య ఉన్న సీటులో ఆయనను కూర్చోపెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేబినెట్ మంత్రికి సమానమైన హెూదా ఉన్న ప్రతిపక్ష నేతకు ప్రాధాన్యత ప్రకారం ముందు వరుసలో సీటు కేటాయిస్తారన్న విషయాన్ని గుర్తు చేసింది. ప్రధాని మోదీ చిల్లర మనస్తత్వానికి ఇదే సాక్ష్యమని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రినాతే విమర్శించారు. 'చిన్న మనస్తత్వం ఉన్నవారి నుంచి పెద్ద విషయాలు ఆశించడం వ్యర్థం. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఐదో వరుసలో కూర్చోబెట్టడం ద్వారా మోదీ తన నిరుత్సాహాన్ని ప్రదర్శించారు. అయితే రాహుల్ గాంధీకి ఎలాంటి పట్టింపులేదు. ప్రజల సమస్యలను ఆయన లేవనెత్తుతూనే ఉంటారు' అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. అయితే మీరు, మీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య సంప్రదాయాలు, ప్రతిపక్ష నాయకుడి పట్ల ఎలాంటి గౌరవం లేదన్నది ఇది నిరూపిస్తున్నదని మండిపడ్డారు. కాగా, కాంగ్రెస్ నాయకుడు వివేక్ తంఖా కూడా దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ కార్యక్రమాలను రాజకీయం చేయడానికి రక్షణ శాఖను మీరు అనుమతించలేరంటూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌పై మండిపడ్డారు. అయితే 2014 తర్వాత ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రతిపక్ష నేత పాల్గొనడం ఇదే తొలిసారి.

## యూజర్ ఐడీ లీక్.. ఒకే గ్రామంలో పుట్టినట్లు ఆరు రాష్ట్రాల్లో జనన ధృవీకరణ పత్రాలు జారీ

**లక్నో:** జనన ధృవీకరణ పత్రాలు జారీ చేసేందుకు సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస్) కోసం గ్రామ కార్యదర్శికి కేటాయించిన యూజర్ ఐడీ లీక్ అయ్యింది. కొందరు వ్యక్తులు ఈ ఐడీని దుర్వినియోగం చేశారు. అదే గ్రామంలో పుట్టినట్లు ఆరు రాష్ట్రాల్లో 800కుపైగా జనన ధృవీకరణ పత్రాలు జారీ చేశారు.



ఈ విషయం వెలుగులోకి రావడంతో దర్యాప్తు కోసం జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సించావలి సాని గ్రామంలో సుమారు వెయ్యి మందికిపైగా జనాభా ఉన్నారు. కాగా, సించవలి సాని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్‌చంద్ ఆగస్టు 5న సీఆర్ఎస్ పోర్టల్ లాగిన్ ఐడీ వివరాలు పొందారు. ఆ గ్రామ జనాభా 1,100 మంది ఉండగా ఇప్పటి వరకు 814 జనన ధృవీకరణ పత్రాలు జారీ అయ్యాయని గమనించారు. గత 19 నెలలుగా ఆ గ్రామానికి కేటాయించిన యూజర్ ఐడీ ద్వారా ఉత్తరప్రదేశ్‌లో 780, జార?ండ్‌లో 13, బీహార్‌లో 12, మధ్యప్రదేశ్, హర్యానాలో నాలుగు చొప్పున, కర్ణాటకలో ఒకటి చొప్పున బర్త్ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు గుర్తించారు. మరోవైపు అన్ని జనన ధృవీకరణ పత్రాల్లో సించావలి సాని గ్రామాన్ని పుట్టిన ప్రాంతంగా పేర్కొనడం చూసి ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్‌చంద్ షాక్ అయ్యారు. వెంటనే ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సీఆర్ఎస్ యూజర్ ఐడీ లీక్ కావడం, దానిని దుర్వినియోగం చేసి బర్త్ సర్టిఫికెట్లు జారీ చేయడంపై దర్యాప్తు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మరిన్ని రాష్ట్రాల వారికి కూడా ఇదే గ్రామంలో పుట్టినట్లు బర్త్ సర్టిఫికెట్లు జారీ చేసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు.

# జమ్మూ కశ్మీర్ డీజీపీగా నళిన్ ప్రభాత్

**న్యూఢిల్లీ :** ఇటీవల కాలంలో జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద దాడులు తరచు చోటు చేసుకుంటున్నాయి. మరోవైపు జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నగారా మరికొద్ది రోజుల్లో మోగనుంది. అలాంటి వేళ కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రాష్ట్ర డీజీపీగా నళిన్ ప్రభాత్‌ను నియమించింది.

అక్టోబర్ 1న డీజీపీగా బాధ్యతలు..

అక్టోబర్ 1వ తేదీన ఆయన ఈ బాధ్యతలు చేపట్టనున్నారని తెలిపింది. ఈ ఆదేశాలు జారీ అయిన నాటి నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఆయన జమ్మూ కశ్మీర్ స్పెషల్ డైరెక్టర్ జనరల్‌గా కొనసాగుతారని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఆ రాష్ట్ర ప్రస్తుత డీజీపీ ఆర్ ఆర్ స్వైన్.. సెప్టెంబర్ 30వ తేదీన రిటైర్ కానున్నారు. ఈ నేపథ్యంలో ఆ పదవిలో నళిన్ ప్రభాత్‌ను నియమించింది. ఈ మేరకు గురువారం కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగుతారని పేర్కొంది.

ఆంధ్రప్రదేశ్ కేడర్ అధికారి..

1992 బ్యాచ్ ఐపీఎస్ నళిని ప్రభాత్ ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన అధికారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వివిధ జిల్లాల ఎస్పీగానే కాకుండా.. గ్రేహౌండ్స్‌లో సైతం పని చేశారు. ఆ సమయంలో రాష్ట్రంలో మావోయిస్టుల ఏరివేతకు ఆయన అవలంభించిన విధి విధానాల పట్ల కేంద్ర ప్రభుత్వం సైతం ప్రశంసలు కురిపించింది. ఆ క్రమంలో పలు పోలీస్



పతకాలను సైతం నళిన్ ప్రభాత్ అందుకున్నారు. ప్రస్తుతం నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ) డైరెక్టర్ జనరల్‌గా ఆయన కొనసాగుతున్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన నళిన్ ప్రభాత్‌ను అరుణాచల్ ప్రదేశ్, గోవా, మిజోరాం, కేంద్రపాలిత ప్రాంతాల కేడర్‌లో మూడేళ్లు పని చేసేందుకు అపాయింట్‌మెంట్ కమిటీ ఆఫ్ కేబినెట్ (ఏసీసీ) బుధవారం నిర్ణయించింది.

**ఓ వైపు ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారం.. మరోవైపు జమ్మూ కశ్మీర్‌లో..**

2024, జూన్ 9వ తేదీన ప్రధానిగా నరేంద్ర మోదీ.. ముచ్చటగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేశారు. నాటి నుంచి జమ్మూ కశ్మీర్‌లో వరుసగా ఉగ్రదాడులు ఊపందుకున్నాయి. దీంతో ఆ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉగ్రదాడుల్లో భారత సైన్యానికి చెందిన పలువురు ఉన్నతాధికారులు, సైనికులు మృతి చెందుతున్నారు. అలాంటి వేళ.. రాష్ట్రంలో ఉగ్రవాదానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చర్యలు చేపట్టారు. అందులోభాగంగా ఆ రాష్ట్రంలోని ఉన్నతాధికారులతో అమిత్ షా భేటీ నిర్వహించారు. ఆ క్రమంలో రాష్ట్రంలో శాంతి భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. దీంతో ఉగ్రవాద చర్యలు నిర్మూలనకు కఠిన చర్యలు అవలంభించాలని ఈ సందర్భంగా జమ్మూ కశ్మీర్ ఉన్నతాధికారులకు అమిత్ షా ఆదేశించారు.

**ఆర్టికల్ 370 రద్దు తర్వాత.. అందుకోసమే నళిన్ ప్రభాత్..**

మరోవైపు ఆర్టికల్ 370 రద్దు అనంతరం సెప్టెంబర్ 30వ తేదీ లోపు జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. అందులో భాగంగా మరో వారం .. పది రోజుల్లో ఆ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఉగ్రవాదులు మళ్లీ రెచ్చిపోయే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పునరుద్ధరించడమే కాకుండా.. అసెంబ్లీ ఎన్నికలు సైతం ప్రశాంతంగా నిర్వహించేందుకు నళిన్ ప్రభాత్‌ను జమ్మూ కశ్మీర్‌కు కేంద్రం పంపిందనే ఓ చర్చ సైతం కొనసాగుతుంది.

## డీఎంకే పార్టీలో భారీగా మార్పులు..



**చెన్నై:** రాబోవు శాసనసభ ఎన్నికలల్లోనూ మరోమారు విజయం సాధించే దిశగా డీఎంకేలో భారీగా మార్పులు జరుగనున్నాయి. పార్టీలోని వివిధ విభాగాలకు నూతన జవసత్వాలు కల్పించేందుకు పార్టీ అధ్యక్షుడు స్టాలిన్ సహా సీనియర్ నేతలు చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం డీఎంకే సంస్థాగత పరంగా 72 జిల్లాల కార్యదర్శులున్నారు. వీరిలో సీనియర్ మంత్రులు, సీనియర్ జిల్లా కార్యదర్శులున్న జిల్లాల్లో ఐదు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి. తక్కిన పార్టీ జిల్లాల్లో రెండు మూడు నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం పార్టీని మరింత విస్తృతపరిచేందుకు చెన్నైలో మూడు శాసనసభ నియోజకవర్గాలకు ఓ జిల్లా కార్యదర్శి చొప్పున నియమించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఇతర జిల్లాల్లో రెండు శాసనసభ నియోజకవర్గాలకు ఓ జిల్లా కార్యదర్శి చొప్పున నియమించనుంది. ఆ మేరకు పార్టీలో 117 జిల్లా కార్యదర్శులను నియమించేందుకు అధిష్టానం వ్యూహరచన చేస్తోంది. ప్రస్తుతం యువజన సంక్షేమం, క్రీడాశాఖ మంత్రి ఉదయనిధి కొత్తగా జిల్లా కార్యదర్శులను నియమించే విషయమై అన్ని జిల్లాల నాయకులతో సంప్రదించినట్లు తెలుస్తోంది. ఆ ప్రకారం రూపొందించిన నివేదికను పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్‌కు ఆయన త్వరలో అందించనున్నారు. ఆ ప్రకారం ప్రస్తుతం మంత్రి పీకే శేఖర్ బాబు ఇన్‌ఛార్జిగా ఉన్న చెన్నై ఈస్ట్ జిల్లాను రెండు శాఖలుగా విభజించనున్నారు. మంత్రి సుబ్రమణ్యం ఇన్‌ఛార్జిగా ఉన్న చెన్నై సౌత్ జిల్లా, మంత్రి దామో అన్బరసన్ ఇన్‌ఛార్జిగా ఉన్న కాంచీపురం నార్త్ జిల్లాను విభజించి కొత్తగా మరికొన్ని జిల్లా శాఖలు ఏర్పాటు చేయనున్నారు. తెన్‌కాశి, విరుదునగర్, కన్నియాకుమారి, శివగంగ, రామనాథపురం జిల్లాలు సమా పలు జిల్లాల్లోనూ జిల్లా శాఖలను విభజించి కొత్తశాఖలు ఏర్పాటు చేసి జిల్లా శాఖ కార్యదర్శుల సంఖ్యను పెంచనున్నారు. ఒలింపిక్స్ క్రీడలకు వెళ్ళిన మంత్రి ఉదయనిధి బుధవారం నగరానికి తిరిగిరానున్నారు. ఆ తర్వాత ఒకటి రెండు రోజుల్లో డీఎంకే సమన్వయకమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరుగనుంది. ఆ సమావేశంలో పార్టీలో కొత్త జిల్లా శాఖలను ఏర్పాటు చేసే విషయమై సమగ్రంగా చర్చించనున్నారు. ఈనెల 16న జరుగనున్న డీఎంకే జిల్లా కార్యదర్శుల సమావేశంలో 2026 శాసనసభ ఎన్నికల వ్యూహరచనలపై కూడా సమీక్ష జరుపనున్నారని తెలుస్తోంది.

# విద్యార్థిని కొట్టి చంపిన మావోయిస్టులు

**రాయపూర్:** స్కూల్‌లో చదువుతున్న ఒక విద్యార్థిని పోలీస్ ఇన్‌ఫార్మర్‌గా మావోయిస్టులు అనుమానించారు. బంధువు చనిపోవడంతో సొంత గ్రామానికి వచ్చిన అతడ్ని కొట్టి చంపారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పువర్తి గ్రామానికి చెందిన 16 ఏళ్ల శంకర్, దంతెవాడ జిల్లా పల్నార్ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నాడు. వారం రోజుల క్రితం కాన్సు సమస్య వల్ల కుటుంబానికి చెందిన ఒక మహిళ మరణించడంతో పువర్తికి వచ్చాడు. అయితే పోలీస్ ఇన్‌ఫార్మర్‌గా అనుమానించిన మావోయిస్టులు మంగళవారం రాత్రి ఆ యువకుడిని కొట్టి చంపారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోస్ట్‌మార్టం కోసం శంకర్ మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు శంకర్ అన్నయ్య 19 ఏళ్ల సోయం సీతారామ్‌ను కూడా వారం రోజుల కిందట మావోయిస్టులు దారుణంగా హత్య చేశారు. అయితే పోలీసులకు సమాచారం ఇవ్వని కుటుంబ సభ్యులు గుట్టుగా అంత్యక్రియలు నిర్వహించారు. ఆ తర్వాత మావోయిస్టుల భయంతో శంకర్ కుటుంబం గ్రామం విడిచి వేరే ప్రాంతానికి వెళ్లిందని పోలీసులు తెలుసుకున్నారు.



# అందరి శ్రేయస్సే మా లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

సరిదిద్దుకుంటున్నామన్నారు. ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ సంయమనం పాటిస్తున్నామని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యం అన్న స్పృహ, స్ఫూర్తితో పాలన చేస్తున్నామన్నారు.

తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామన్నామని దాన్ని అక్షరాలా అమలు చేస్తున్నామని తెలిపారు రేవంత్ రెడ్డి. ఇచ్చిన మాట ప్రకారం ప్రజాపాలన సాగిస్తున్నామని... ప్రజలందరికీ సామాజిక న్యాయం, సమానావకాశాలు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. అమరుల ఆశయాలు, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా సాంస్కృతిక పునరుజ్జీవనం, ఆర్థిక పునరుజ్జీవనానికి సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ రాసిన "జయ జయహే తెలంగాణ..." గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించి తెలంగాణ సాధించుకొని దశాబ్ద కాలమైనా రాష్ట్ర గీతం లేని పరిస్థితిని భర్తీ చేశామన్నారు. ప్రజల ఆకాంక్ష అయిన తెలంగాణ రాష్ట్ర పేరును సూచించే సంక్షిప్త అక్షరాల విషయంలో టూ స్థానంలో ౧ఉని తీసుకొచ్చామన్నారు. తాము అధికారం చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విధ్వంసమై ఉందన్నారు. పదేళ్లలో ప్రభుత్వ అప్పు దాదాపు 10 రెట్లు పెరిగిందన్నారు. రాష్ట్ర ఆవిర్భావం టైంలో 75,577 కోట్లుగా ఉన్న అప్పు, గతేడాది డిసెంబరు నాటికి దాదాపు 7 లక్షల కోట్లకు చేరిందన్నారు. అప్పులను రీ స్ట్రక్చర్ చేయించే ప్రయత్నంలో ఉన్నామన్నారు. ఇటీవల అమెరికా పర్యటనలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సమావేశమయ్యామని తెలిపారు. తక్కువ వడ్డీలతో రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చుకునే అంశంపై మా మధ్య సానుకూల చర్చలు జరిగాయన్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్ర ప్రజల నెత్తిన మోయలేని భారం మోపే పనులు మేం చేయబోమన్నారు. ఆర్థిక అవరోధాలు ఉన్నా ప్రతి ఇంటా సౌభాగ్యాన్ని నింపాలనే మహాసంకల్పంతో రూపొందించిన అభయహస్తం హామీలన్నీ తూ.చ తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రభుత్వంలో కుదురుకోక ముందే ఆర్థిక పరిస్థితిని అంచనా వేసుకోక ముందే ఆరు గ్యారెంటీలలో రెండింటిని అమలు ప్రారంభించామన్నారు. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు గ్యారెంటీల అమలు ప్రారంభించి చరిత్ర సృష్టించామన్నారు. ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి 2,619 కోట్ల రూపాయలు ఆదా చేశామని వివరించారు. రాష్ట్రంలో వైద్యం అందక ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదన్నది పేదవాళ్లు కూ?డ కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి వైద్యాన్ని పొందాలని ఆరోగ్యశ్రీకి పూర్వవైభవాన్ని తెచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. దీన్ని మరింత పటిష్టంగా అమలుపరిచేందుకు ఆరోగ్యశ్రీ వైద్యచికిత్సల పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచామని గుర్తు చేశారు. కొత్తగా 163 చికిత్సలను ఇందులో చేర్చినట్టు వెల్లడించారు. ప్రస్తుత 1835 చికిత్సలకు 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందుతుందని తెలిపారు. రేషన్ కార్డుతో సంబంధం



లేకుండా ఆరోగ్యశ్రీ పథకం అమలు అవుతోందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో విస్తృత వైద్యసేవలు అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ప్రత్యేక డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు జారీచేసే చేస్తామని తెలిపారు. పౌరుల ఆరోగ్య సంబంధిత సమాచారం ఒకే చోట అందుబాటులో ఉంటే సులభంగా రోగనిర్ధారణ, సత్వర చికిత్సకు వీలుంటుందనే ఈ ఆలోచన చేశామన్నారు. 2014లో కాంగ్రెస్ అధికారం కోల్పోయే నాటికి గ్యాస్ ధర 410 రూపాయలు ఉంటేనేడు అది 1200లకు చేరిందన్నారు. అందుకే తిరిగి దాన్ని 500 రూపాయలకే ఇవ్వాలన్న సంకల్పంతో మహాలక్ష్మి పథకం ఫిబ్రవరి 27న ప్రారంభించామన్నారు. 40 లక్షల మంది లబ్ధిదారులతో మొదలైన ఈ పథకం నేడు 43 లక్షల మందికి చేరిందన్నారు. పేదలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించాలన్న భావనతో గృహజ్యోతి పథకం అమలు చేస్తున్నామన్నారు. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే ప్రతి ఇంటికి ఉచిత వెలుగులు పంచుతున్నామని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ప్రస్తుతం 47 లక్షల 13 వేల 112 మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. వ్యవసాయరంగం అత్యంత ప్రాధాన్యత అంశంగా తమ ప్రభుత్వం ఉందన్నారు. అందుకే బడ్జెట్‌లో 72,659 కోట్ల రూపాయలు కేటాయించామని గుర్తు చేశారు. రుణ భారంతో ఇబ్బంది పడ్డ రైతన్నలు తల ఎత్తుకొని దర్జాగా తిరిగే రోజులు వచ్చాయని పేర్కొన్నారు. వరంగల్‌లో ప్రకటించిన రైతు డిక్లరేష ప్రకారం 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ విజయవంతంగా పూర్తి చేస్తున్నామన్నారు. ఈ పథకంలో అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందన్నారు. సాంకేతిక కారణాలతో ఎక్కడైనా చిన్న ఇబ్బందులు వస్తే... వాటిని పరిష్కరించే బాధ్యత ప్రభుత్వ వ్యవసాయ శాఖ తీసుకుంటుందని తెలిపారు. తొలిదశలో లక్ష రూపాయల వరకు ఉన్న రుణ మాఫీ సొమ్ము 6,098 కోట్ల రూపాయలను జూలై 18న రైతుల ఖాతాల్లో జమచేశామన్నారు రేవంత్. దీనివల్ల 11 లక్షల 50 వేల మంది రైతన్నలు రుణవిముక్తి పొందారన్నారు. రెండో దశలో 6,190 కోట్ల రూపాయలు జులై 30న జమ అయిందన్నారు. దీనివల్ల 6 లక్షల 40 వేల 823 మంది రుణ విముక్తి పొందారని తెలిపారు. ఇవాళ మూడో విడత మాఫీ ద్వారా ఒక అద్భుత ఘట్టాన్ని మనం ఆవిష్కరించుకోబోతున్నామని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజే తెలంగాణ రైతుకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చిందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంతో తమ జన్మ ధన్యమైందని భావిస్తున్నామన్నారు. 31 వేల కోట్లు ఖర్చు పెట్టి రైతును రుణ విముక్తుడిని చేశామన్నారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా పథకాన్ని ఎకరానికి 15 వేల రూపాయల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చారు. అనర్హులకు, సాగులో లేని భూమి యజమానులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు రైతు బంధు పథకం కింద ఎకరాకు సంవత్సరానికి 10 వేల రూపాయలు చెల్లించారన్నారు. ఈ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్న లక్ష్యంతో విధివిధానాలు రూపొందిస్తోందని తెలిపారు. ఏర్పాటు చేసిన ఉపసంఘం రాష్ట్రంలో పర్యటించి రైతులు, రైతు సంఘాలు, రైతు కూలీలు, మేధావుల అభిప్రాయాలు తీసుకొని విధి విధానాలు రూపొందిస్తోందన్నారు. అనంతరం పథకం అమలు చేస్తామని తెలిపారు. వరి సాగు చాలా విస్తారంగా జరుగుతోందన్న రేవంత్ పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక రైతులు నష్టపోతున్నారన్నారు. అందుకే సన్నరకం వరి ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని నిర్ణయించినట్టు తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరను కల్పిస్తూ, కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం. రైతుల సౌలభ్యం కోసం మొన్నటి రబీ సీజన్‌లో ధాన్యం సేకరణ కేంద్రాల సంఖ్యను 7,178కి పెంచామన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో చెల్లింపులు చేస్తున్నామని వివరించారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నాం. నకిలీ విత్తన అక్రమార్కులను ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తోందన్నారు. కేంద్రం అందిస్తున్న ఫసల్ బీమా యోజన పథకంలో చేరి రైతులకు పంటలబీమా పథకం వర్తింపచేస్తామన్నారు. రైతుల తరఫున ప్రభుత్వమే బీమా ప్రీమియాన్ని చెల్లిస్తుందని తెలిపారు. రైతులకు పైసా ఖర్చు లేకుండా పంటలకు పూర్తి భద్రత కలుగుతుందన్నారు. రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలు, పంటల దిగుబడికి సంబంధించి శాస్త్రీయ పద్ధతులు తెలియజేయడానికి "రైతు నేస్తం" కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఉద్యాన పంటల సాగు, ఆయిల్ పామ్ సాగుకి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. రైతుల పాలిటశాపంగా మారిన ధరణి సమస్యలపై దృష్టి పెట్టామన్నారు. ధరణి అమలులో అవకతవకలు, లోపభూయిష్ట విధానాల కారణంగా రైతులకు ఎంతో కష్టం కలిగిందన్నారు. ధరణిలో అనేక అవకతవకలు జరిగినట్టుగా గుర్తించామని పేర్కొన్నారు. 'ధరణి సమస్యల పరిష్కారానికి 2024 మార్చి 1 నుంచి 15 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు. ధరణిలో సమస్యల పరిష్కారం, పరిష్కారం చేయలేనివి ఉంటే సదరు దరఖాస్తులను తిరస్కరిస్తే దానికి గల కారణాలను తప్పకుండా నమోదు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు. పేద, బడుగు వర్గాల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లు పేరుతో నూతన గృహనిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించామని ప్రతీ నియోజకవర్గంలో కనీసం 3,500 ఇళ్ళ చొప్పున నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పేదలు ఇళ్ళు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.

## బోగస్ మాటల కేసీఆర్..

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని సీఎం అన్నారు. "ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు నిధుల కోసం ఒత్తిడి చేస్తే నేను మిగతా జిల్లాల గురించి కూడా ఆలోచిస్తున్నా. ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా నిధుల కేటాయింపులో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం. కేసీఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నీళ్ళు ఇవ్వలేదు. కేసీఆర్, హరీష్ బోగస్ మాటలు చెబుతారు గనుక ఆ పార్టీ నేతలు నీళ్ళ కోసం ఆందోళన చేయలేదు. నాగార్జున సాగర్ నీళ్ళు రాకపోయినా గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టు కోసం వైరా లింక్ కెనాల్ చేపట్టాం. లింక్ కెనాల్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటపడి చేపించాం. పదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్, హరీశ్‌రావు సీతారామ ప్రాజెక్టు డీపీఆరే ఇవ్వలేదు. కమీషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదు. మంత్రి తుమ్మలపై నమ్మకంతో నష్ట పరిహారం ఇవ్వక పోయినా లింక్ కెనాల్‌కు రైతులు భూములు ఇచ్చారు. హరీష్ రావు దూలంలాగా పెరిగారు కానీ బుద్ధి పెరగలేదు. రీ డిజైన్ పేరుతో ప్రాజెక్ట్ అంచనాలు పెంచారు. కమీషన్ల కోసం పంప్ మోటార్లు పెట్టారు. నాలుగేళ్లుగా పంప్ హౌస్ కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. ఆరు నెలలు రేయింబవళ్లు కష్టపడి పంప్ హౌస్‌లో నీరు పారేలా చేశాం. కృష్ణా జలాలు రాక పోయినా ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్ళు అందే అవకాశం ఉంది. పొరుగున ఉన్న నల్గొండ జిల్లాతో నీటి పంచాయితీ లేకుండా గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లాలో ఆయకట్టుకు నీరు అందిస్తాం. హరీశ్ అభినందించక పోయినా ఫర్వాలేదు కానీ అవమానించేలా మాట్లాడొద్దు. రానున్న రోజుల్లో 80 శాతం పూర్తయిన ప్రాజెక్టులను మొదటి దశ ప్రాధాన్యంగా పూర్తి చేస్తాం" అని రేవంత్ తెలిపారు.


గత 10ఏళ్లుగా బీజేపీ ఈ దేశంలో అధికారంలో ఉంది. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది, ప్రగతికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీ. బీజేపీ మత తత్వ పార్టీ. బీజేపీ అరాచకాలు మనం 10 ఏళ్లుగా చూస్తున్నాం. హర్ ఘర్ తిరంగ అని మోడీ ఒక క్యాంపెయిన్ మొదలు పెట్టారు. దేశ భక్తి ఉన్నట్లు బీజేపీ సర్టిఫై చేస్తుందట. ఈ దేశానికి స్వాతంత్ర్యాన్ని, జాతీయ జెండాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ అవమానించింది. మూడు రంగుల జెండాను గౌరవించం అని చెప్పింది. ఒకే రంగు ఉండాలి అని చెప్పారు.. హిందువులు గౌరవించరు అని చెప్పారు. 2001 వరకు ఆర్ఎస్స్ పార్టీ ఆఫీస్ లో జాతీయ జెండా ను ఎగరవేయలేదు. నిజానికి ఈ దేశానికి మోడీ చేసింది ఏమీ లేదు. హర్ గర్ ను మోడీ మోసం చేశారు. ప్రతి కుటుంబానికి ఒక ఇల్లు అని మోసం చేశాడు. ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం అని మోసం చేశారు. ప్రతి రైతు కుటుంబాన్ని ఆదుకుంటాం అని మోసం. ఆంధ్ర రాష్ట్రంలో హర్ గర్ దోకా చేశారు. మణిపూర్ లో ఊచ కోత కోశారు. ఆంధ్రలో కూడా ప్రతి ఘర్ ను మోసం చేశాడు. ప్రత్యేక హోదా ఇస్తామని మోసం చేశాడు. విభజన హామీలను ఒక్కటి కూడా అమలు చేయలేదని అన్నారు.

ఇవ్వాళ ఆంధ్రలో ప్రతి ఇంటిని మోసం చేశాడు. ఇవ్వాళ దేశంలో రాజ్యాంగం ప్రమాదంలో పడింది. రాజ్యాంగాన్ని మారుస్తాం అని అంటున్నారు. ఇవ్వాళ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి అనుకుంటే కాంగ్రెస్ అధికారంలో రావాలి. మన రాజ్యాంగం కాపాడాలి అంటే కాంగ్రెస్ అధికారంలో రావాలి. ఈ దేశంలో ఐక్యత మళ్ళీ రావాలి అంటే...ప్రగతికి పునాదులు పడాలి అంటే కాంగ్రెస్ అధికారంలో రావాలి. కాంగ్రెస్ రాకుంటే ఈ దేశం ఇబ్బందులు పడుతుంది. రాహుల్ జగన్ కలుస్తారు అనే విషయం అవాస్తవమని అన్నారు.

### అదుపులోకి బీఆర్ఎస్ నేతలు..

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాకు త్వరగా నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, హరిప్రియ నాయక్ నిరసనకు దిగారు. దీంతో వారిని పోలీసులు ముందుగానే అరెస్ట్ చేశారు.

## గృహజ్యోతికి మళ్లీ దరఖాస్తులు!



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం కోసం మళ్లీ దరఖాస్తులను అర్హులైన వారి నుంచి స్వీకరించనున్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చాలన్న ఉద్దేశంతో మరోసారి దరఖాస్తులను తీసుకోవాలని ప్రభుత్వం భావించింది.మరోసారి అప్లికేషన్లు తీసుకునేందుకు చర్యలు చెపట్టాలని అధికారులకు మంత్రి ఆదేశాలను జారీ చేశారు. అర్హత ఉన్నప్పటికీ గతంలో దరఖాస్తులు చేయనివారి నుంచి అప్లికేషన్లు తీసుకోవాల్సిందిగా ఆయన నిర్దేశించారు. మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్‌లో ఇంధనశాఖతోపాటు డిస్కమ్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు వివిధ అంశాలపై కీలక ఆదేశాలను జారీ చేశారు. రాజకీయ కారణాలు, ఇతర సాంకేతిక ఇబ్బందులు వల్ల అనేక మంది దరఖాస్తు చేయలేని పరిస్థితి ఏర్పడింది. అటువంటి వారికి అవకాశం కల్పించాల్సిందిగా ఉపముఖ్య మంత్రి దృష్టికి పలువురు సమస్యను తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయన అధికారులకు తాజాగా ఆదేశాలు ఇచ్చారు. గృహ జ్యోతి పథకంలో భాగంగా 45,81,676 మంది 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందుతున్నారని అధికారులు ఈ సందర్భంగా నివేదించగా, తెల్ల రేషన్ కార్డు కలిగి ఇప్పటి దాకా దరఖాస్తు చేసుకోని వారి నుంచి మళ్లీ దరఖాస్తులు స్వీకరించి పథకాన్ని అమలు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా జల, థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో మరమ్మత్తులపై తక్షణమే నిర్ణయం తీసుకోవడానికి వీలుగా ముగ్గురు అధికారులతో కమిటీని ఏర్పాటు చేయాలని, విద్యుత్ ఉత్పాదన ఆగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.2023 డిసెంబర్ ముందు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా జరిగిన నష్టాలపైన నివేదికలను అందించాలని ఆయన కోరారు. జల విద్యుత్ కేంద్రాల్లో ఎటువంటి సాంకేతిక సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. దక్షిణ డిస్కమ్ పరిధిలో 227 సబ్ స్టేషన్ల నిర్మాణానికి కసరత్తు చేస్తున్నామని, ఇందులో 114 సబ్ స్టేషన్లకు స్థలాల సమస్య ఉందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, దీనిపై కలెక్టర్లతో చర్చలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా రామగుండంలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ నిర్మాణంపై చర్చ జరిగింది. ఒక మెగావాట్ ప్లాంట్ కట్టడానికి 0.82 ఎకరాల భూమి అవసరం ఉంటుందని, 800 మెగావాట్ల ప్లాంట్ కోసం 650 ఎకరాలు అవసరమని, రామగుండంలో 700.24 ఎకరాల భూమి లభ్యత ఉందని అధికారులు గుర్తు చేశారు. దీని కోసం తగిన ప్రతి పాదనలు సిద్ధం చేయాలని విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా థర్మల్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు ఎలా ఉన్నాయన్న దానిపైనా ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా తీసుకొని గృహ జ్యోతి పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకంలో భాగంగా తెలంగాణలో అర్హత కలిగిన కుటుంబాల గృహ అవసరాల కోసం 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తును అందిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల మందికి ఈ పథకంలో భాగంగా ఉచిత విద్యుత్ పొందుతున్నారు. అయితే, కొన్ని సాంకేతిక కారణాలు, రాజకీయపరమైన ఇబ్బందులతో అనేకమంది ఈ పథకంలో భాగంగా లబ్ధిని పొందలేకపోతున్నారు. ఈ విషయాన్ని పలువురు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావడంతో అటువంటి వారికి కూడా ఈ పథకాన్ని అమలు చేయాల్సిందిగా ఆయన ఆదేశాలను జారీ చేశారు. అందుకు అనుగుణంగా అర్హులైన వారి నుంచి దరఖాస్తులను మరోసారి స్వీకరించి వారికి ఈ పథకాన్ని అమలు చేయాలని స్పష్టం చేశారు. తాజా నిర్ణయంతో రాష్ట్రంలోని కొన్ని వేల మందికి ఈ పథకంలో భాగంగా లబ్ధి చేకూరనుంది.

# ఊసరవెల్లులు రాజ్యం నడిపితే తొండలు, ఉడతలే వస్తాయి

-మొదటిపేజీ తరువాయి

రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ అబద్ధం చెప్పారని మండిపడ్డారు. స్టేషన్ ఘనపూర్‌కి త్వరలోనే ఉప ఎన్నిక వస్తుందని.. అక్కడి నుంచి బీఆర్ఎస్ నేత రాజయ్య గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. . స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడియం కావ్య, శ్రీహరిని ప్రజలు త్వరలోనే నిలదీస్తారని హెచ్చరించారు.

అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. వీళ్ల అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే కరెంటు మాయమైందని అన్నారు. ఇప్పుడు ఒక రోజులో ఎన్నిసార్లు కరెంటు పోతుందో లెక్కపెట్టడం కూడా ప్రజలు మానేశారని తెలిపారు. కేసీఆర్ ఉన్నప్పుడు కరెంటు పోతే వార్త.. రేవంత్ రెడ్డి వచ్చినంక కరెంటు ఉంటే వార్త అన్నట్లు తయారైందని ఎద్దేవాచేశారు. రాష్ట్రంలో మళ్లీ మోటార్లు కాలడం, ట్రాన్స్‌ఫార్మర్లు పేలడం మొదలైందని విమర్శించారు. కరెంటు పోతుందని డిస్కమ్ అధికారులకు సోషల్‌మీడియాలో ఫిర్యాదుచేస్తే.. ట్రాన్స్‌ఫార్మర్ల మీద తొండ పడ్డది.. ఇంకో ట్రాన్స్‌ఫార్మర్ మీద ఉడత పడ్డదని జవాబు ఇస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. మనం పరిపాలించినప్పుడు తొండలు, ఉడతలు లేవా? ఇప్పుడే కొత్తగా వస్తున్నాయా? అని ఎద్దేవా చేశారు. ఊసరవెల్లులు రాజ్యం నడిపితే తొండలు, ఉడతలే వస్తాయని సెటైర్ వేశారు. వాళ్లు మాట్లాడే మాటలు విచిత్రంగా ఉన్నాయని అన్నారు.

### లగ్గం కాలే.. సంసారం చేయలే.. కానీ పిల్లలు పుట్టిండ్రు

ఏదైనా చెడు జరిగితే కేసీఆర్ మీదకు నూకాలి.. మంచి జరిగితే మన ఖాతాలో వేసుకోవాలి అన్నట్లుగా కాంగ్రెస్ నాయకుల తీరు ఉందని కేటీఆర్ విమర్శించారు. 30వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని అన్నారు. ఉద్యోగం ఇవ్వాలంటే నోటిఫికేషన్ ఇవ్వాలి.. పరీక్ష పెట్టాలి.. ఆ తర్వాత ఇంటర్వ్యూ నిర్వహించాలి.. ఈ మూడు అయిన తర్వాతనే ఉద్యోగం ఇస్తారని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి పరిపాలనలో ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలే.. ఒక్క పరీక్ష పెట్టలే.. ఒక్క ఇంటర్వ్యూ చేయలే.. కానీ 30వేల ఉద్యోగాలు ఇచ్చినా అని ఊదరగొడుతున్నారని విమర్శించారు. లగ్గం కాలే.. సంసారం చేయలే.. కానీ పిల్లలు పుట్టిండ్రు అని అంటున్నాడని.. దీన్ని ఎట్ల నమ్మాలని ప్రశ్నించారు. ఈ మాట అడిగితే.. పరీక్షలు మీరే పెట్టొచ్చు.. కానీ చిక్కుముళ్లు విప్పి ఉద్యోగాలిస్తే తప్పంటారా? అని ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఎంత ఇజ్జత్ తక్కువ మనుషులు అని విమర్శించారు.

ఈయన చెబితే నమ్మట్లేదని.. రాహుల్ గాంధీని అశోక్‌నగర్



తీసుకెళ్లి చెప్పిచ్చిండ్రు అని కేటీఆర్ అన్నారు. అధికారంలోకి వచ్చినంక మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని అన్నారు. కనీసం రెండు ఉద్యోగాలు అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు. ఇద్దరు నిరుద్యోగులు మాత్రం ఉద్యోగాలు సంపాదించిండ్రు అని విమర్శించారు. రాహుల్‌గాంధీకి ఉద్యోగం లేకుండే.. ఆయన ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడు అయ్యారని అన్నారు. రేవంత్ రెడ్డికి ఉద్యోగం లేకుండే.. ఆయన ముఖ్యమంత్రి అయ్యారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఉద్యోగం ఊడగొడితేనే మీకు ఉద్యోగాలు వస్తాయని నమ్మబలికాడని అన్నారు. ఏమైంది మరి ఉద్యోగాలు వచ్చాయా అని ప్రశ్నించారు. వీళ్ల మోసాలను తెలంగాణ యువత ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెసోళ్లు ఇంత మోసగాళ్లా? ఇంత అన్యాయం చేస్తారా అని తెలంగాణ యువత మర్లబడుతుందని చెప్పారు. మొన్న అసెంబ్లీకి వచ్చిండ్రు అని.. అశోక్‌నగర్‌లో లొల్లి అయ్యిందని.. దిల్‌సుఖ్‌నగర్‌లో లొల్లి అయ్యిందని.. రాష్ట్రమంతా లొల్లిలు అవుతున్నాయని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాల ముచ్చట బోగస్ అని తెలంగాణ యువతకు అర్థమైతుందని అన్నారు. మిగిలింది మూడు నెలలే అని.. మూడు నెలల్లో రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడి నుంచి ఇవ్వాలే అని.. తెలంగాణ అసెంబ్లీలో కొత్త దందా మొదలు పెట్టారని విమర్శించారు. అందుకే జాబ్ క్యాలెండర్ అని ఒకటి ఇచ్చారని అన్నారు. మైసూర్ బజ్జీలో మైసూర్ ఉండటం ఎంత వాస్తవమో.. నేతిబీరకాయలో నెయ్యి ఉండటం ఎంత వాస్తవమో.. జాబ్ క్యాలెండర్‌లో జాబులు అంతే వాస్తవమని ఎద్దేవా చేశారు. అది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్‌లెస్ క్యాలెండర్ అని విమర్శించారు.

### కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా అదే ట్రెండ్ నడిచింది.. అందుకే సీట్లు రాలేదు : కేటీఆర్

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతోనే ఓడిపోయామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శరాఘాతంలా తగలకూడని దెబ్బ ఏమీ తగలేదని చెప్పారు. దేశ రాజకీయాలను చూస్తే పదేళ్లకు మించి మూడోసారి కూడా అధికారంలోకి రావడం కష్టతరమైనది అన్నారు. అట్లాంటిది 2014లో 63 సీట్లతో అధికారంలోకి వచ్చామని.. 2018లో ఇంకో 25 సీట్లు పెంచుకుని 88 సీట్లతో అధికారంలోకి వచ్చామని గుర్తు చేశారు. 2023లో జరిగిన ఎన్నికల్లో 39 సీట్లలో గెలిచామని చెప్పారు. ఇదేమీ పెద్ద ఓటమి కాదని.. మూడో వంతు సీట్లు గెలిచామని అన్నారు. ఒక్క 14 సీట్లు కొంచెంలో కోల్పోయామని తెలిపారు. 1100 ఓట్లతో జుక్కల్, 1300 ఓట్లతో దేవర కద్ర పోయిందని అన్నారు. మూడు వేల ఓట్లతో బోధన్, కాగజ్‌నగర్, ఆదిలాబాద్ పోయాయని అన్నారు. ఐదు, ఆరు వేల ఓట్ల తేడాతో పోయినవే 14 సీట్లు ఉన్నాయని అన్నారు. అందులో సగం గెలిచినా ఇవాళ కథ వేరే ఉండేదని చెప్పారు. దాని గురించి ఇప్పుడు అనుకొని లాభం లేదని అన్నారు. ఏదో జరిగిపోయిందని కొంతమంది బేజారయ్యిండ్రని.. కొంతమంది బాధపడ్డారని.. కొంతమంది కాటగలిశారని కేటీఆర్ అన్నారు. ఈలోపే పార్లమెంటు ఎన్నికలు వచ్చాయని చెప్పారు. దేశవ్యాప్తంగా పార్లమెంటు ఎన్నికల్లో ఒకటే ట్రెండ్ నడిచిందని తెలిపారు. మోదీ ఇష్టం ఉంటే ఎన్డీయేకి.. ఇష్టం లేకపోతే ఇంకో కూటమి వేయాలని అన్నట్టుగానే జరిగాయని అన్నారు. మధ్యలో ఏ కూటమిలో లేని పార్టీలను దేశ ప్రజలు ఆదరించలేదని తెలిపారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అదే ట్రెండ్ నడిచిందని పేర్కొన్నారు. పంజాబ్‌లో అకాలీదళ్ రెండు కూటముల్లో లేదని.. వాళ్లకు సీట్లు రాలేదని తెలిపారు. పక్కన ఒడిశాలో బిజూ జనతాదళ్ కూడా రెండు కూటముల్లో లేదని.. దానికి కూడా సీట్లు రాలేదని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లో మాయవతి బీఎస్పీకి కూడా ఒక్క సీటు రాలేదని అన్నారు. ఇక్కడ మనకు రాలేదని తెలిపారు.

మన కింద ఏపీలో జగన్ కూడా ఏ కూటముల్లో లేడు.. కానీ అసెంబ్లీ ఎన్నికలు కూడా కలిసి రావడంతో ఒక 4 ఎంపీ సీట్లు వచ్చాయని కేటీఆర్ అన్నారు. కేరళలో లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వం ఉందని.. అక్కడ కూడా వాళ్లకు ఒక్క సీటు రాలేదని వివరించారు. అదే తమిళనాడులో సీపీఎం కూటమిలో చేరింది.. అక్కడ రెండు ఎంపీ సీట్లు వచ్చాయని అన్నారు. అంటే.. నిట్టనిలువున దేశం చీలిందని అన్నారు. 294 ఒక్క దిక్కు.. 239 ఒక దిక్కు వచ్చాయని.. ఏ కూటమిలో లేనివాళ్లకు కేవలం 18 సీట్లు వచ్చాయని అన్నారు. కాబట్టి మనకు పెద్ద దెబ్బ తగిలిందని బాధపడాల్సిన అవసరం.. భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.


కొంతమంది కాంగ్రెస్ చెప్పిన అడ్డగోలు హామీలు నమ్మి కొంతమంది ప్రజలు మోసపోయారని కేటీఆర్ అన్నారు.

## సంపాదకీయం

# లోక్‌సభలో దక్షిణాది సీట్లకు గండి?

దేశంలో చివరిసారిగా 1971వ సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం 1977వ సంవత్సరం నాటికి 543 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 1976వ సంవత్సరంలో నాటి ప్రధాని ఇందిరా గాంధీ 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా 2021 జనగణన వరకు లోక్‌సభ స్థానాలను పెంచకుండా చట్టంచేశారు. అందుకు ప్రధాన కారణం దేశంలో జనాభా నియంత్రణను అమలు చేస్తున్న రాష్ట్రాలు నష్టపోకూడదని, జనాభా నియంత్రణను అన్ని రాష్ట్రాలు పాటించాలన్న ఉద్దేశంతో అనాడు ఇందిరా గాంధీ సర్కార్ చట్టం చేశారు. కానీ అప్పుడు ఏ కారణం చేతైతే జనాభా నియంత్రణను పాటిస్తున్న రాష్ట్రాలు నష్టపోవొద్దన్న భావనతో చట్టం తీసుకురాగా, ఇప్పుడు అదే చట్టం జనాభా నియంత్రణను పకడ్బందీగా అమలు చేసి విజయం సాధించిన రాష్ట్రాల పాలిట శాపం కానుందని జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన చేసే విధానాన్ని చూస్తే అర్థమవుతుంది. 2002 సం.లో ఆటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలోని ఎన్‌డిఎ 84వ రాజ్యాంగ సవరణ చేసి 2026 తరువాత జరిగే తొలి జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ స్థానాల సంఖ్య పెంచాలని నిర్దేశించింది. పునర్విభజన ద్వారా అనుసరించే విధానాల వల్ల కేంద్రం సూచనల మేరకు కుటుంబ నియంత్రణ ద్వారా జనాభా పెరుగుదలకు అడ్డుకట్ట వేసిన దక్షిణాది రాష్ట్రాలకు తీరని నష్టం వాటిల్లనుంది. జనాభా తక్కువగా ఉండడం మూలాన లోక్‌సభలో ఆయా రాష్ట్రాల ప్రాతినిధ్యానికి భారీగా కోతపడనుంది.దేశంలో ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాలు తెలంగాణ, కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల జనాభా తక్కువ. లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజనకు అనుసరించే ఈ జనాభా లెక్కల ప్రామాణికంతో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో ఉన్న 543 మొత్తం స్థానాల్లో 23.74 శాతం అంటే 129 స్థానాల ప్రాతినిధ్యం ఉండగా, కేంద్రం అనుసరించే పునర్విభజన వల్ల ఆ రాష్ట్రాల ప్రాతినిధ్యం 6.26 శాతం తగ్గిపోయి 129 స్థానాల నుండి 103 స్థానాలకు పడిపోనుంది.కానీ ఇబ్బడిముబ్బడిగా జనాభాను పెరుగుదలలో పెద్దన్న పాత్ర పోషించిన ఉత్తరాది రాష్ట్రాలకే వరంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విధానాలు ఉండడం గమనార్హం. అంటే 2026లో పునర్విభజన విధానాల ద్వారా జనాభా నియంత్రణలో దక్షిణ రాష్ట్రాల సాఫల్యత వాటి రాజకీయ ప్రాతినిధ్యానికే ఎసరు పెడుతుంది. లోక్‌సభలో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని ఒకేసారి పరిశీలిస్తే.. ప్రస్తుత సీట్లు 543 లో ఉత్తరాది రాష్ట్రాలైన యుపి 80 సీట్లు, మహారాష్ట్ర 48, పశ్చిమ బెంగాల్ 42, బీహార్ 40, మధ్యప్రదేశ్ 29 సీట్లను కలిగి ఉండగా, దక్షిణాది రాష్ట్రాలు ఎపి, తెలంగాణ 42 సీట్లు, కర్ణాటక 28 సీట్లు, కేరళ 20 సీట్లు, తమిళనాడు 39 సీట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. పునర్విభజన కోసం రెండు ప్రతిపాదనలను ఆలోచిస్తున్న కేంద్రం మొదటగా జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ స్థానాలను 848కి పెంచి దేశ జనాభాతో భాగించగా వచ్చేది దేశ పార్లమెంట్ స్థానం సగటు జనాభా, ఈ సగటు పార్లమెంటు జనాభా సంఖ్యతో రాష్ట్ర జనాభాను భాగిస్తే ఆ రాష్ట్రంలోని పార్లమెంటు స్థానాల సంఖ్య వస్తుంది. ఈ విధంగా చూస్తే మన దక్షిణాది రాష్ట్రాల స్థానం పార్లమెంటులో స్థానాలు 130 నుండి 165కు కొద్ది మేర పెరిగిన నిష్పత్తి ప్రకారం చూస్తే దారుణంగా 23 శాతం నుండి 19 శాతానికి పడిపోనుంది.. ఇక రెండో ప్రతిపాదన ఏంటంటే.. లోక్‌సభ స్థానాలను ప్రస్తుతం ఉన్న 545కే పరిమితం చేసి చేపట్టబోయే జనాభా లెక్కల ప్రకారం పునర్విభజించటం. ఇలా చేసినా నష్టపోయేది దక్షిణాది రాష్ట్రాలే. ఈ విధానంలో దేశ జనాభాను 545తో భాగిస్తారు. అప్పుడు జనాభా అధికంగా పెరిగిన రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలు కూడా పెరుగుతాయి. జనాభా తక్కువ ఉన్న రాష్ట్రాల్లో తగ్గిపోతాయి. ఈ లెక్కన తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 17 లోక్‌సభ స్థానాలు 14కు పడిపోతాయి. అంటే మూడు స్థానాలు ఎగిరిపోతాయి. రెండింటిలో ఏ విధానంలో నియోజక వర్గాలను పునర్విభజించినా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ తమ ప్రాబల్యం అధికంగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలే.. అంటే పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల మాట ఏ మేరకు చెల్లుబాటు అవుతుందో అర్థం చేసుకోచ్చు. దక్షిణాది రాష్ట్రాల మాదిరిగా కుటుంబ నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో అధిక జనాభా కలిగిన ఉత్తరాది రాష్ట్రాలు లోక్‌సభ లో తమ సీట్ల సంఖ్యను ఇప్పటికన్నా ఎక్కువగా పెంచుకొనున్నాయి. ఈ లెక్కన చూస్తే పరిపాలన, అభివృద్ధి, జనాభా నియంత్రణ వంటి అంశాలపై దృష్టి సారించిన దక్షిణాది రాష్ట్రాలకు శిక్షగా లోక్‌సభ ప్రాతినిధ్యానికి, రాజకీయ ప్రాధాన్యానికీ కోతపడబోతుందన్నమాట. దాని వల్ల హక్కుగా రావాల్సిన నిధుల కోసం డిమాండ్ చేసే సత్తా, అనుకూలమైన విధానాల రూపకల్పన చేసేలా కేంద్రంపై ఒత్తిడి చేయగల శక్తి దక్షిణాది రాష్ట్రాలకు తగ్గుతుంది. పర్యవసానంగా ఉత్తర %-% దక్షిణ విభేదాలు, ప్రాంతీయ ఉద్రిక్తతలకు పెచ్చరిల్లే ప్రమాదం కూడా లేకపోలేదు. కాబట్టి దక్షిణాది రాష్ట్రాలు అప్రమత్తమై దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అసమానతలు లేకుండా లోక్‌సభ స్థానాలను పునర్విభజన చేసే విధంగా ఇతర రాష్ట్రాల రాజకీయ పార్టీలతో స్థూలమైన ఏకాభిప్రాయాన్ని సాధించి తమ రాజకీయ ప్రాధాన్యతను కాపాడుకోవాలి.

# పాఠ్యాంశం వాజ్‌పాయి జీవితం!



ఆయన ఆజన్మ బ్రహ్మచారి. అజాతశత్రువు. బహుముఖ ప్రజ్ఞాశాలి. వివాదరహితులు. పార్టీలకు అతీతంగా అందరు మెచ్చిన సర్వోత్తమ వ్యక్తిత్వం ఆయన స్వంతం. కవి, రచయిత, వక్త, రాజకీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, మచ్చలేని ఆదర్శమూర్తి, సరళ జీవనశైలి లాంటి ఆకర్షణీయ లక్షణాలు మూర్తీభవించిన ప్రేమమూర్తి మన మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయి. రాజకీయ భీష్ముడిగా పేరు తెచ్చుకొని ప్రతిపక్ష పార్టీ నాయకుల చేత సహితం ప్రశంసలు అందుకున్న వాజ్‌పాయి జీవితం ఆసాంతం నైతికత, నిస్వార్థ ఆలోచనలకు పట్టం కట్టడం ఆయనకు మాత్రమే సుసాధ్యం. పదవి కోసం కాకుండా ప్రజాశ్రేయస్సు కోసం జీవితాన్ని ధార పోసిన పరమ దేశభక్తుడు, భరతమాత ముద్దు బిడ్డ. 25 డిసెంబర్ 1924న మధ్య తరగతి బ్రహ్మణ కుటుంబంలో కృష్ణాదేవి, కృష్ణబిహారీ దంపతులకు గ్వాలియర్‌లో జన్మించిన అటల్ బిహారీ వాజ్‌పాయి పాఠశాల విద్యను సరస్వతి శిశుమందిర్‌లో, గ్వాలియర్ విక్టోరియా కాలేజీలో చేరి హిందీ, ఆంగ్లం, సంస్కృతంలో బిఏ పట్టభద్రుడైనాడు. కాన్పూర్‌లో ప్రథమ శ్రేణిలో ఎం ఎ రాజనీతిశాస్త్రం పూర్తి చేశారు. ఆర్య సమాజ్ యువ విభాగ సామాజిక కార్యకర్తగా సేవా జీవితాన్ని ప్రారంభించి 1944లో ఆ విభాగ కార్యదర్శిగా, 1939లో ఆర్ ఎస్ ఎస్‌లో చేరి బాబా ఆమ్టే ప్రేరణతో 1040-44లో అధికార్ల శిక్షణా కేంద్రానికి హాజరు అయ్యారు. 1947లో ఆర్. ఎస్. ఎస్. పూర్తి స్థాయి సేవకుడు లేదా ప్రచారక్‌గా భాధ్యతలు తీసుకున్నారు. దేశ విభజన విషాద సమయంలో న్యాయశాస్త్ర విద్యను మధ్యలోనే ఆపి వేశారు. ఆర్ ఎస్ ఎస్ విస్తారక్‌గా యూపీలో సేవలు అందిస్తూనే దీన్ దయాల్ ఉపాధ్యాయ నడుపుతున్న రాష్ట్రధర్మ, పాంచజన్య, స్వదేశ్, వీర్ అర్జున్ లాంటి పత్రికల్లో కూడా పని చేశారు. అటల్ బిహారీ వాజ్‌పాయి జీవితాంతం బ్రహ్మచార్యం పాటించి, తన జీవితాన్ని భరతమాత సేవకు అంకితం చేశారు.

ఆగష్టు 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 23 రోజుల పాటు అరెస్టు అయ్యారు. 1951లో భారతీయ జనసంఘ్ రాజకీయ పార్టీలో దీన్ దయాల్ ఉపాధ్యాయతో కలిసి సేవలు అందిస్తూ అనతికాలంలోనే శ్యాంముఖర్జీ అనుయాయిగా, జనసంఘ్ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. 1957లో బల్రాపూర్ నియోజకవర్గం నుంచి తొలిసారి ఎం పీగా ఎన్నికై పార్లమెంట్‌లో అడుగిడి తన వాగ్ధాటితో ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఖ్యాతి గడించాడు. అటల్ వాగ్ధాటి, సంస్థాగత నైపుణ్యాల కారణంగా 1968లో జనసంఘ్ జాతీయ అధ్యక్షుడి స్థాయికి ఎదిగారు. 1975-77 మధ్య ఎమర్జన్సీ కాలంలో సంఘ సంస్కర్త జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో జనసంఘ్‌ను కొత్త కూటమి అయిన జనతా పార్టీలో విలీనం చేశాడు. 1977లో న్యూఢిల్లీ నుంచి ఎం పీగా ఎన్నికై మురార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల మంత్రిగా సేవలు అందించారు. 1979లో జనతా పార్టీ విచ్ఛిన్నం అయ్యే నాటికే వాజ్‌పాయి గౌరవప్రదమైన రాజకీయ అనుభవజ్ఞుడైన నాయకుడిగా ప్రపంచ దృష్టిని ఆకర్షించాడు. 1980లో ఎల్ కె అద్వానీ, బైరాన్ సింగ్ షెకావత్ లాంటి నాయకులతో కలిసి భారతీయ జనతా పార్టీ (భాజపా)ని స్థాపించి తొలి అధ్యక్షుడిగా సేవలందించారు. 1984 ఎన్నికల్లో రెండు ఎంపీ సీట్లు మాత్రమే గెలుపొందినప్పటికీ లోకసభలో విపక్ష నేతగా కొనసాగారు. తదనంతరం మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక లాంటి అసెంబ్లీ ఎన్నికల్లో విజయాలు సాధిస్తూ భాజపా తన స్థానాన్ని పటిష్ట పరచుకుంటూ ముందుకు సాగింది.

1996లో నిర్వహించిన ఎన్నికల్లో భాజపా విజయం సాధించిన పిదప వాజ్‌పాయి 10వ ప్రధానమంత్రిగా 1996-2004 కాలంలో మూడు సార్లు (1996లో 13 రోజులు, 1998-99లో 13 నెలలు, 1999-2004లో పూర్తి కాలం) భాద్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ప్రధాని వాజ్‌పాయి నేతృత్వంలో మే 1998లో పోఖ్రాన్ ఎడారిలో ఐదు భూగర్భ అణు పరీక్షలు నిర్వహించి అంతర్జాతీయ స్థాయిలో భారత్ తన సత్తా చాటి "జై విజ్ఞాన్" అనే నినాదాన్ని ఇచ్చారు. 1999లో పాకిస్థాన్‌తో శాంతి కోసం చర్చలు ప్రారంభించడం, లాహెూర్ ఒప్పందం, ఢిల్లీ - లాహెూర్ బస్సు సౌకర్యాన్ని ప్రవేశపెట్టడంలో ప్రధాని వాజ్‌పాయి చొరవ చూపారు. మే 1999లో కార్గిల్ సరిహద్దు ఎత్తైన పర్వత ప్రాంతాల్లో నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి ప్రవేశించిన పాకిస్థానీ సైన్యం, ఉగ్ర మూకలను తుదముట్టించడానికి జరిగిన భీకర యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడించి భారత్‌కు విజయం చేకూర్చారు. 1999లో 3వ సారి ప్రధానిగా ఉన్న సమయంలో తాలిబాన్లు ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానాన్ని హైజాక్ చేసిన సందర్భంలో ఉగ్రవాది మౌలానా మసూద్? అజహర్‌ను వారికి అప్పగించి ప్రయాణీకులను విడుదల చేయించారు. ప్రైవేటు రంగాన్ని, విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తూ ఆర్థిక సంస్కరణలు చేపట్టారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, పిఎం గ్రామీణ సడక్ యోజన లాంటి ప్రాజెక్టులతో దేశవ్యాప్తంగా రవాణా మౌళిక వనరులను అభివృద్ధి చేయగలిగారు. రెండు దశాబ్దాల తర్వాత జరిగిన యూఎస్ అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత పర్యటనతో ఇరు దేశాల మధ్య సంబంధాలు బలపడడం ప్రారంభమైనాయి. 2001లో పార్లమెంట్ దాడి, 2002లో గుజరాత్ అల్లర్లు జరిగిన సందర్భాల్లో వాజ్‌పాయి తీవ్ర ఒత్తిడికి లోనయ్యారు. 2004లో జరిగిన ఎన్నికల్లో భాజపా ఓడిపోవడంతో ప్రతిపక్ష నేతగా ఉండడానికి ఇష్టపడని కారణంగా అద్వానీకి ఆ భాద్యతలు అప్పగించి 2005లో క్రియాశీల రాజకీయాల నుంచి నిష్క్రమించి ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా విముఖత చూపారు.పూర్తి కాలం సేవలందించిన కాంగ్రేసేతర ప్రధానిగా అటల్ గుర్తింపు పొందారు. తన జీవిత కాలంలో 9 సార్లు పార్లమెంట్‌కు ఎంపీగా, 2 సార్లు రాజ్యసభ ఎంపీగా అమూల్య సేవలందించిన వాజ్‌పాయిని పలు పురస్కారాలు వరించాయి. 1992లో "పద్మవిభూషణ్", 1993లో యూనివర్సిటీ "డీలిట్" గౌరవం, 1994లో "లోకమాన్య తిలక్ పురస్కారం/ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కారం/గోవింద్? వల్లభ్‌పంత్ పురస్కారం", 2014లో "భారత రత్న" పౌర పురస్కారాలను అందుకున్నారు.

2009లో స్ట్రోక్ రావడంతో పాటు మధుమేహం, డిమెన్షియా, పక్షవాతం, మాట క్షీణించడంతో మనుషుల్ని సహితం గుర్తు పట్టలేనంతగా అనారోగ్యం పాలు కావడంతో వీల్ చైర్‌కు మాత్రమే పరిమితం అయ్యారు. తన 93వ ఏట 16 ఆగష్టు 2018న ఢిల్లీలో అటల్ బిహారీ వాజ్‌పాయి తుది శ్వాస విడిచారు. అటల్ బిహారీ వాజ్‌పాయికి ప్రజలు ఇచ్చిన అపార గౌరవం ముందు ఇతర అవార్డులు చాలా చిన్నవిగానే కనిపిస్తాయి. పెళ్లి చేసుకోనప్పటికీ నమిత అనే అమ్మాయిని దత్తత తీసుకొని పెంచారు. ప్రకృతి ప్రేమికుడైన వాజ్‌పాయి భారతీయ సంగీతం, నాట్యాలను అమితంగా ఇష్టపడే వారు. స్వతహాగా కవి అయిన వాజ్‌పాయి కవితాత్మకంగా, జనరంజకంగా ప్రసంగించడంలో దిట్టగా అందరి మన్ననలు పొందారు. అర్థ శతాబ్దం పాటు భారతీయ రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసిన వాజ్‌పాయి జీవితం ఓ తెరిచిన పుస్తకం. ఆయన కార్యదక్షత అనన్య సామాన్యం. వాజ్‌పాయి సరళ జీవితం, సర్వోత్తమ ప్రతిభ, పాటించిన నైతిక జీవనశైలి నేటి రాజకీయవేత్తలకు పాఠ్యాంశంగా నిలుస్తున్నదనడంలో సందేహం లేదు.

# పౌరుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడితేనే..

భారతదేశం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నేడు జరుపుకుంటోంది. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ వికసిత్ భారత్ ఏ2047 లక్ష్యంగా భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే దృక్పథంతో పనిచేస్తున్నారు. అయితే, ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతోపాటు వారి ఆశయాలను నెరవేర్చేందుకు ఎంతవరకు కృషి చేస్తున్నామో.. మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. స్వాతంత్ర్య సమరయోధుల స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కలలను మనం ఎంతవరకు సాధించాం? దేశ సంక్షేమం పౌరుడి జీవన ప్రమాణాలపై ఆధారపడి ఉంటుంది. మరి భారతదేశం తన జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకుందా? మన భారతదేశం 3 ట్రిలియన్ల డాలర్ల స్థూల దేశీయోత్పత్తితో ప్రపంచంలో 5వ అతిపెద్ద దేశం. ప్రస్తుతం దేశ తలసరి ఆదాయం రూ. 2.12 లక్షలు. కానీ ఇప్పటికీ మనం 5% పేదరికంతో బాధపడుతున్నాం. 2023 ప్రపంచ ఆకలి సూచిక ప్రకారం, 125 దేశాలలో భారతదేశం 111వ స్థానంలో ఉంది. సి.ఎం.ఐ.ఈ ప్రకారం, భారతదేశంలో నిరుద్యోగ రేటు జూన్ 2024 నాటికి 9.2 శాతానికి పెరిగింది. ఒక శాతం జనాభా, సంపద వాటా 2022-23లో 40.1%గా ఉంది. 2023-24లో దేశంలోని పొదుపులో 92% సంపన్నులైన 20% మంది కలిగి ఉన్నారు. వీటితో పాటు 2023లో ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ యొక్క కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్ ప్రకారం, 100కి 40 అవినీతి భారంతో భారతదేశం ఉంది. భారతదేశం 2023 నాటికి తన స్థూల దేశీయోత్పత్తిలో కేవలం 3-4% విద్యపై ఖర్చు చేస్తోంది. ఆరోగ్య సంరక్షణపై 1.2-1.5% ఖర్చు చేస్తోంది. మానవాభివృద్ధి-సంబంధిత ప్రాంతాలపై మొత్తం వ్యయం స్థూల దేశీయోత్పత్తిలో దాదాపు 6-8%గా అంచనా వేయబడింది. సరళీకరణ ఆర్థిక వ్యవస్థలో రెడ్ ట్యాపిజం ఇప్పటికీ తన ప్రభావాన్ని చూపుతోంది. దేశంలో బంధుప్రీతి దాదాపు అన్ని రంగాలలో కనిపిస్తుంది. దురదృష్టవశాత్తు ఇప్పటికీ మనం వరకట్నం, ఆడ శిశుహత్య, లింగ అసమానత, గృహ హింస, అంటరానితనం మొదలైన సాంఘిక దురాచారాలతో బాధపడుతున్నాం. అయితే, మనదేశానికి ఎన్ని ఆటంకాలు ఎదురైనా.. విభిన్న రంగాలలో చాలా అభివృద్ధిని సాధించింది. మానవ వనరులలో భారత దేశం మొదటి స్థానంలో ఉంది. ఉక్కు, బొగ్గు ఉత్పత్తిలో, మొబై ల్ వినియోగంలో వ్యవసాయ ఉత్పత్తిలో ప్రపంచవ్యాప్తంగా 2వ ర్యాంక్, బిలియనీర్ల సంఖ్యలో 3వ ర్యాంక్, గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ అవుట్‌పుట్, స్పేస్‌లో 5వ స్థానంలో ఉంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను స్వీకరించడంలో 8వ స్థానంలో ఉంది. ప్రపంచంలోనే 14వ అతిపెద్ద ఎగుమతిదారు. సాంస్కృతిక వైవిధ్యంలో 17వ ర్యాంక్, ఐ.టీ పరిశ్రమ పోటీతత్వంలో 18వ ర్యాంక్, గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 40వ స్థానాన్ని నిలుపుకుంది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఫిన్‌టెక్, పునరుత్పాదక శక్తి, బయో టెక్నాలజీ, డిజిటల్ లావాదేవీలు ఉన్నాయి. సరళీకరణ, ప్రపం చీకరణ, ప్రైవేటీకరణ యుగంలో నిరంతర ఆర్థికాభివృద్ధి, విభిన్న సంక్షేమ కార్యక్రమాలతో స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని మనం కొనసాగించాలి. దేశంలోని పౌరులు తమ హక్కులను పరిరక్షించడానికి మానవ హక్కుల సంఘాలు, ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు, ఫోర్త్ ఎస్టేట్, సమాచార హక్కు చట్టం మొదలైన ప్లాట్‌ఫారమ్‌లు చట్టాల గురించి తెలుసుకోవాలి. పౌరుల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడినప్పుడే సమానత్వం, సౌభ్రాతృత్వం లభిస్తాయి.

# వికసిత్ భారత్ సాధ్యమవ్వాలంటే..



స్వాతంత్ర్యానంతర ప్రజాస్వామ్య పాలనలో అన్ని వర్గాల ప్రజలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమాన స్థాయిలో అభివృద్ధి సాధించాలి. అలా కాకపోతే అది ప్రజాస్వామ్యం అనబడదు.ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉంటేనే ప్రజల స్వేచ్ఛ, సమానతలు కాపాడబడతాయి. రాజకీయ పార్టీలు, నాయకులు తప్పు చేస్తే వాటి ఫలితాలను లక్షల కోట్ల మంది ప్రజలు అనుభవించాల్సి వస్తుంది. కానీ నేతలకు కేసులు తప్ప శిక్షలు పడ్డ దాఖలాలు చాలా తక్కువ. ఒక వ్యక్తి పేదగా, నిరుద్యోగిగా ఉండటం వారి తప్పు కానే కాదు. మెజారిటీ ప్రజల, యువత ఓట్లతో గద్దెనెక్కి ఉపాధి, ఉద్యోగాలు కల్పించని పాలకులది ఆ తప్పు. జీవనోపాధి కల్పన ప్రభుత్వాల బాధ్యత. అందుకే ఉపాధి, ఉద్యోగ కల్పన సార్వత్రిక హక్కుగా పార్లమెంటులో చట్టం చేయాలి. కుబేరుల సంపదపై అదనపు పన్ను వేసైనా నిరుద్యోగ, పేదరిక పెనుభూతాన్ని దేశం నుండి తరిమివేయాలి. చట్ట సభల్లో చర్చ జరగాల్సింది దీనిపైన కదా! ప్రజలను, యువశక్తిని నిర్వీర్యం చేస్తే, దేశం విపత్కర పరిస్థితులకు దారి తీస్తుంది. ఆ తర్వాత కాయకల్ప చికిత్స చేస్తే- మరణానంతరం మందు ఇవ్వడం లాంటిదే. దేశంలో స్థూల దేశీయోత్పత్తి గణాంకాలు, ఎగుమతి-దిగుమతి లావాదేవీల వంటివి దేశ అభివృద్ధికి వాస్తవ ప్రతిబింబాలు కాజాలవు. అత్తెసరు ఆదాయాలతో బతుకు బండి భారంగా లాక్కొస్తున్న సామాన్యుల వెతలు తీరినప్పుడే వికసిత భారతం ఆవిష్కరణ అవుతుంది. ప్రజలకు కూడు, గూడు సమకూరిస్తే సరిపోదు. నాణ్యమైన విద్య, వైద్యం అందరికీ అందుబాటులోకి రావాలి. ఆదాయ అసమానతలు రూపు మాసిపోయి ప్రతి ఒక్కరూ గౌరవ ప్రదంగా జీవించగలగాలి. వీటన్నింటి విషయంలో మనదేశం ఇంకా నేల చూపులే చూస్తుంది అనడానికి ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా 81 కోట్ల మందికి ప్రభుత్వమే ఉచిత ఆహార ధాన్యాలను ఎందుకు అందించాల్సి వస్తోం ది? ప్రపంచ ఆకలి సూచీలో 125 దేశాల సరసన ఇండి యాకు 111వ స్థానం దాఖలా పడింది. ఈ స్థితిలో మానవ అభివృద్ధిలో వెనుకబడిన భారతదేశ సమగ్ర వికాసానికి ప్రభుత్వాలు చేయవలసిన కృషి ఎంతో ఉంది. కానీ నేడు తాజా పరిస్థితులు చూస్తుంటే ఇవి సాధ్యమనిపిస్తున్నాయా? నింగిని తాకుతున్న నిత్యావసరాల ధరల దాటికి ఎంతోమందికి సమతుల ఆహారం అందని ద్రాక్ష అవుతోంది. దేశీయంగా ఐదేళ్లలోపు చిన్నారులు ముప్పై ఐదు శాతానికి పైగా పౌష్టికాహారలేమితో గిడసబారిపోయారని జాతీయ కుటుంబ సర్వే హెచ్చరించింది. 2022-23 పన్నెండున్నర లక్షలమంది చిన్నారులు బడికి దూరమయ్యారన్న అధికారిక నివేదిక బాలభారత ధైన్యాన్ని కళ్లకు కడుతుంది. జనారోగ్యానికి భరోసాగా నిలవాల్సిన ప్రభుత్వ ఆసుపత్రులలో కనీస వసతులు మృగ్యమౌతున్నాయి. ఖరీదైన ప్రైవేటు వైద్యం దెబ్బకు ఏటా ఆరు కోట్ల కుటుంబాలు అప్పుల సుడిగుండంలోకి చేజారిపోతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఈ సమస్యలేవీ తీరకుండా ఆర్థిక వ్యవస్థ ఎన్ని లక్షల కోట్ల రూపాయల స్థాయికి ఎగబాకినా ఏంటి ప్రయోజనం!? అభివృద్ధి అంటే ఆర్థికంగానే కాదు, సామాజికంగానూ ముందడుగు వేయడం. కుల, మత, లింగపరమైన వివక్షలకు అడ్డుకట్ట వేయకపోతే ఇండియా ఎన్నటికీ అభివృద్ధి చెందిన దేశం కాలేదు. భావ ప్రకటన స్వేచ్ఛ తో పాటు పౌర హక్కులన్నింటికీ మన్నన దక్కే సమాజంలోనే ప్రజాస్వామ్యం పరిఢ విల్లగలుగుతుంది. సృజన శక్తుల వికాసం సాధ్యపడి అంతిమంగా దేశానికి మేలు జరుగుతుంది. ఇవే నాటి నిస్వార్థ సమరయోధుల త్యాగాలకు నిజమైన నివాళులు

# కాకతీయ పాఠశాలలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు







**తుర్కయంజాల్, ఆగస్టు 15(శాసన సభ ):** తూర్కయంజాల్ లోని కాకతీయ స్కూల్ లో 78వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు భారతదేశ ఖ్యాతిని, గొప్పదనాన్ని చాటి చెప్పే విధంగా విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించిచారు.దేశ స్వాతంత్ర సమరయోధులుగా, నాయకులుగా వేషాధారణతో అందరినీ ఆకర్షించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తిని చాటుతూ విద్యార్థులు అలరించారు.సోషల్ మీడియా వల్ల జరుగుతున్న మోసాలను కంటికి కుట్టినట్లు చేసి చూపించారు.ఫ్లాగ్ సెల్యూట్ మార్చ్ ఫాస్ట్ ద్వారా విద్యార్థిని విద్యార్థులు దేశ స్వాతంత్ర వీరులను కొనియాడుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు.పలు పోటీలో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పావని, ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.







78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఇంజాపూర్ వార్డు కార్యాలయంలో, 24 వ వార్డు పరిధిలోని కాలనీలలో వైస్ చైర్ పర్సన్ గుండ్ల పల్లి హరిత ధన్ రాజ్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.గారు.ఇంజాపూర్ గ్రామ మాజీ వార్డు సభ్యులు బత్తుల శంకర్ గౌడ్ , ఆపిల్ కాలనీ అధ్యక్షులు నాయిని చెన్నా రెడ్డి , ప్రభాకర్ రెడ్డి గ, పెసర్గాయాలా నర్సింహా రెడ్డి , తుర్కయంజాల్ మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ పాషా , శ్రీనివాస్ రెడ్డి వివిధ కాలనీల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.







78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మునుగనూర్ వార్డు కార్యాలయం, వివిధ కాలనీలలో కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించిశుభాకాంక్షలు తెలియజేశారు.
**తుర్కయంజాల్, ఆగస్టు 15 ( శాసనసభ ):**

## తుర్కయంజాల్ పురపాలక సంఘంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు..



**తుర్కయంజాల్,ఆగస్టు 15(శాసనసభ )::** 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు నియోజకవర్గం లో కన్నుల పండుగగా జరిగాయి. గురువారం స్వతంత్ర దినోత్స వం పురస్కరించుకొని తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలోని 24 వార్డు లో వాడవాడనా జాతీయ జెండాను ఎగరవేసి సంబరాలు జరిపారు.తూర్కయంజాల్ పురపాలక సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి జాతీయ జెండాను ఎగరావేశారు.ఈ సందర్భంగా ఆమె ప్రజలకు 78వ స్వతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. వైస్ చైర్ పర్సన్ గుండ్ల పల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, కమిషనర్ అమరేందర్ రెడ్డి, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్లు కోసికే ఐలయ్య, కళ్యాణ్ నాయక్, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, మేతరిఅనురాధ దర్శన్, రేవల్లి హరిత యాదగిరి,నారని కవిత శేఖర్ గౌడ్, గుండా భాగ్యమ్మ ధన్ రాజ్, డి.ఈ. సత్యనారాయణ, ఆర్వో శ్రీనివాసులు, బిజెపి నాయకులు బచ్చి గళ్ళరమేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ బ్యాంక్ లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు.




**తుర్కయంజాల్, ఆగస్టు 15 ( శాసనసభ ):** 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తుర్కయంజాల రైతు సేవ సహకార సంఘం ,తొర్రూరు బ్రాంచ్ లోగురువారం సంఘం డైరెక్టర్, మాజీ జిల్లా రైతు సమితి అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వైస్ చైర్మన్ కొత్త రాం రెడ్డి, కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్,, సంఘ డైరెక్టర్లు శీలం లక్ష్మమ్మ ,సామ సంజీవరెడ్డి,శ్రీమతి కొండ్రు స్వప్న శ్రీనివాస్ , చాపల యాదగిరి , సామ సత్యనారాయణ రెడ్డి, సెక్రటరీ వై. రా%శీ%దాసు , భూషణం ,సంఘ సిబ్బంది మహేందర్ రెడ్డి,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వివిధ వేషధారణలో పాఠశాల విద్యార్థులు
తాహసిల్దార్ కార్యాలయం వద్ద జాతీయ పథకం ఆవిష్కరిస్తున్న తాహసిల్దార్

**చింతపల్లి,ఆగస్టు 15 శాసనసభ న్యూస్:** చింతపల్లి మండల కేంద్రంతో పాటు గ్రామాలలో గురువారం స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం, తాహసిల్దార్ కార్యాలయం వద్ద తాహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో సుజాత, రక్షక బట నిలయంలో ఎస్ఐ. యాదయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీదేవి, విద్యుత్ కార్యాలయంలో మురళీకృష్ణ, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఓ సక్కుబాయి, పశువైద్య కార్యాలయం వద్ద పశువైద్యాధికారి జిజే పాల్, పిఎసిఎస్ వద్ద చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, లారీ అసోసియేషన్ చింతపల్లి, చింతపల్లి ప్రెస్ రిపోర్టర్స్ అసోసియేషన్, హాస్టల్ వసతి గృహాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీల వద్ద పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## క్రీడలతో మానసికోల్లాసం
## ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి, ఆగస్టు 15 శాసనసభ న్యూస్** గ్రామీణ ప్రాంతాల యువతీ యువకులకు క్రీడలు మానసిక ఉల్లాసమని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని ఎం సి సి క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. గ్రామస్థాయి నుండి జాతీయ రాష్ట్ర స్థాయిలో రాణించి మండలానికి గ్రామానికి గొప్ప పేరు తేవాలని, ప్రభుత్వం క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, సదానందం, సిద్దిక్ బాబా, సలీం, గోపాల్ రెడ్డి, గోవింద్ యాదగిరి, వెంకటరమణ, మధు, రామ కృష్ణ, శివ, ఫయాజ్, మల్ రెడ్డి, ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరిలో దేశభక్తి, జాతీయత భావం పెంపొందాలి

### స్ఫూర్తి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15 శాసనసభ న్యూస్:** నియోజవర్గ కేంద్రంలోని ఇబ్రహీంపట్నం గ్రంథాలయం ఎదురుగా స్ఫూర్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తి యూత్ ఇన్చార్జి సూరమోని బాబు మాట్లాడుతూ తమ స్ఫూర్తి యూత్ అసోసియేషన్ గత 24 సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, ప్రత్యేకంగా ప్రతి ఏటా స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవాలను జరపటమే కాకుండా ఈ పండగ రోజు ప్రతి ఒక్కరు జాతీయ పతాకం ధరించాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి జాతీయ పతాకాల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరిలో జాతీయత భావాలు,దేశభక్తి పెంపొందించడమే యూత్ లక్ష్యమని, దేశంలోని ప్రజలందరూ స్వాతంత్ర దినోత్సవాన్ని అమరుల త్యాగాలను స్మరించుకుంటూ పండగల జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి యూత్ నాయకులు దానం సాయికుమార్,బుద్ధి దీపక్,వినయ్,వెంకటేష్,ఎస్ యాదగిరి,శివారెడ్డి,జె.సాయి రెడ్డి,మధుకర్,క్రాంతి,భాస్కర్ స్ఫూర్తి యూత్ నాయకులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దగోని మల్లయ్యమృతి బాధాకరం



**చింతపల్లి, ఆగస్టు 15 శాసనసభ న్యూస్:** చింతపల్లి మండలం చాకలిశేరిపల్లి గ్రామానికి చెందిన సిద్ధగోని మల్లయ్య మృతి బాధాకరమని చింతపల్లి ముండల కార్యదర్శి పోలే వెలకటయ్య అన్నారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కోషాధికారి సంబారి శంకర్, వింజమూరి నర్సింహ్మ, గ్యార పరుషరాం,ఇస్లావత్ పప మాదగొని యాదయ్య, ఐత పాక మల్లయ్య, భారతమ్మ, అండాలు, తదితరులు పాల్గొని సిద్ధ గొని మల్లయ్య భౌతిక కాయానికి పూలమాలలు నివాళులర్పించడం జరిగింది.

## ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15 శాసనసభ న్యూస్:** 78 వ స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు ఇబ్రహీంపట్నం ప్రజా భవన్ (క్యాంపు కార్యాలయం) పై, పెద్ద చెరువు కట్ట పై, మున్సిపల్ ఆఫీస్ పై జాతీయ జెండాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. స్వాతంత్ర్య సమరయోధులను వారి త్యాగాలను స్మరించుకోవడం జరిగింది,అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి స్వతంత్రం దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. మున్సిపల్ కమిషనర్ స్థానిక ఎసిపి, సీఐ,ఎస్ఐ లు వైస్ చైర్మన్, కౌన్సిలర్స్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.


## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మర్రి నిరంజన్ రెడ్డి



**ఆదిభట్ల ఆగస్టు 15 శాసనసభ న్యూస్:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ ఆఫీస్ ఆవరణలో ఈరోజు జాతీయ జెండాను ఎగరవేసిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్,టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి, మున్సిపాలిటీ పరిధిలో వివిధ సంఘాలు ఏర్పాటుచేసిన జండా పండుగ కార్యక్రమాలలో పాల్గొన్నారు, అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కామన్న యాదగిరి, కౌన్సిలర్లు లావణ్య పాండురంగారెడ్డి, మౌనిక ఉదయపాల్ రెడ్డి, కలమ్మ జంగయ్య, మర్రి అర్చన రామ్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, నాయకులు పల్లె రజనీకాంత్ గౌడ్ గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమగ్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన

**పెద్దపల్లి :** ప్రజల సమగ్రాభివృద్ధి సంక్షేమ మే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతోందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గురువారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. ఏ పనైనా ఆగవచ్చు... కానీ వ్యవసాయ ఆగకూడదు అనే దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మాటలను తమ ప్రభుత్వం విశ్వసించి రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత కల్పించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తుందని , మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 50 వేల వరకు రుణాలు ఉన్న 43 వేల 125 మంది రైతులకు 273 కోట్ల 82 లక్షల రూపాయల రుణమాఫీ పూర్తి చేశామని, నేడు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 2 లక్షల వరకు రుణాలు ఉన్న రైతుల ఖాతాలలో నిధులు జమ అవుతాయని మహిళా కమిషన్ చైర్ పర్సన్ తెలిపారు. వరదలు కరువు వంటి ప్రకృతి విపత్తుల కారణంగా రైతులు నష్టపోకుండా పంట బీమా పథకం ద్వారా తమ ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతుల తరపున చెల్లించాల్సిన ప్రీమియం పూర్తిస్థాయిలో ప్రభుత్వమే చెల్లించి ప్రతి పంటకు బీమా సౌకర్యం కల్పిస్తామని అన్నారు. యాసంగి పంట కొనుగొలుకు 311 కొనుగొలు కేంద్రాలు ఏర్పాటు చేసి 54 వేల 288 మంది రైతుల వద్ద నుండి రూ.733 కోట్ల విలువ గల 3 లక్షల 35 వేల 616 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. వానాకాలం పంట నుంచి సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ప్రకటించిందని, రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులకు అవసరమైన సలహాలు సూచనలు నేరుగా అందిస్తున్నామని , జిల్లాలో 1976 ఎకరాలలో కొత్తగా ఆయిల్ పామ్ పంట విస్తరణ దిశగా కృషి చేస్తున్నామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుందని, ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిం దని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీని ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు కోటి 31 లక్షలకు పైగా జీరో టికెట్లను జారీ చేశామని, మహిళలకు 60 కోట్ల 32 లక్షల రూపాయల ను ఆదా అయ్యాయని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా నాటి నాటికి పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరల భారం మహిళలపై పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీపై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుంది, మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు లక్షా 59 వేల 743 గ్యాస్ సిలిండర్లను సబ్సీడి పై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 4 కోట్ల 77 లక్షల రూపాయలు సబ్సీడీ సోమ్ము జమ



చేశామని మహిళా కమిషన్ చైర్ పర్సన్ పేర్కొన్నారు. గృహావసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా పథకాన్ని ప్రభుత్వం మార్చ్ 1,2024న ప్రారంభించి ఇప్పటివరకు మనం జిల్లాలో 5 లక్షల 36 వేల 304 జీరో బిల్లులు జారీ చేసి, విద్యుత్ పంపిణీ సంస్థలకు 21 కోట్ల 69 లక్షల రూపాయలను గృహ జ్యోతి క్రింద చెల్లించడం జరిగిందని తెలిపారు. అర్హులైన లబ్ది దారులందరికీ గ్యారెంటీ పథకాలు చేరే విధంగా ఎంపీడీవో కార్యాలయం, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేశామని మహిళా కమిషన్ చైర్ పర్సన్ తెలిపారు. ఒక సంఘం అభివృద్ధి కి, ఆ సంఘంలోని మహిళలు సాధించిన అభివృద్ధి కొల మానమని దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా సంఘాలచే 30 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టించామని , జిల్లాలో 4 అమ్మ క్యాంటీన్ ల 12 రకాల వివిధ వ్యాపార, వాణిజ్య యూనిట్ల నెల కొల్పెందుకు ప్రణాళికలు రుపొందిస్తున్నా మని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో అమృత్ - 2 క్రింద 314 కోట్లు 92 లక్షల ఖర్చు చేస్తూ వాటర్ సంపుల నిర్మాణం, పైప్ లైన్, బల్క్ ఫ్లో మీటర్, వాటర్ ట్యాంకులు, సివర్ ట్రంక్ మెయిన్ నిర్మాణం మొదలగు పనులను, టి. యూ.ఎఫ్.ఐ.డి.సి నిధుల క్రింద 174 కోట్లు ఖర్చు చేస్తూ అవసరమైన సిసి రోడ్లు, సిసి డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్,మున్సిపల్ భవన నిర్మాణాలు మొదలగు అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రజా ప్రభుత్వం బలోపేతం చేసిందని, ఆరోగ్య శ్రీ కవరేజిని ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని, 163 కొత్త వ్యాధులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తెచ్చామ ని, మన జిల్లాలోని ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించేందుకు రామగుం డంలోని సింగరేణీ వైద్య కళాశాల పరిధిలో 142 కోట్ల వ్యయంతో 355 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. భావిత రాల మెరుగైన భవిష్యత్తుకు మంచి విద్యే పునాది. మన జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 13 కోట్ల 78 లక్షలు ఖర్చు చేసి 493 పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. అంతర్జా తీయ స్థాయిలో సౌకర్యాలను కల్పిస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 20 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం సమీకృత రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను నిర్మిస్తామని తెలిపారు. ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్ క్రింద ప్రస్తుతం సంవత్సరం జిల్లాలోని ఎస్సీ విద్యార్థులకు కోటి 25 లక్షల 38 వేల రూపాయలు, 528 మంది ఎస్టీ విద్యార్థులకు 17 లక్షలు,300 మంది మైనార్టీ విద్యార్థులకు 62 లక్షల రూపాయిలు, 2594 మంది బీసీ, ఈబీసీ విద్యార్థులకు 3 కోట్ల 8 లక్షలకు పైగా నిధులను విడుదల చేశామని అన్నారు. మన యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించి ప్రపంచస్థాయి పోటీలకు సన్నద్ధం చేసే దిశగా ఎంపిడిఓ ప్రాంగణంలో ఆధునిక టాస్క్ సెంటర్ ను ఏర్పాటు చేశాం. యువత డ్రగ్స్, గంజాయి వంటి వాటికి అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, డ్రగ్స్ అంశాన్ని ప్రజా ప్రభుత్వం ఎటువంటి పరిస్థితులలో ఊపేక్షించడం జరుగదని, డ్రగ్స్ పై ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పూర్తి స్థాయిలో మద్దతు అందిస్తూ డ్రగ్స్ బూతాన్ని తెలంగాణ నుండి శాశ్వతంగా తరిమి వేయాలని మహిళా కమిషన్ చైర్ పర్సన్ పిలుపునిచ్చారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. పెద్దపెల్లి మహాత్మ జ్యోతిబా పూలే విద్యార్థులు దేశ్ దేశ్ కీ రంగీలా, గాయత్రి స్కూల్ విద్యార్థులు మేరా భారత్ కో సలాం , జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు ఇదే మన భారతం, కాకతీయ అరబిందో స్కూల్ విద్యార్థులు ఇండియా వాలే , శ్రీరాంపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థులు జగతి సిగల్ లో జాబిలమ్మ అనే గేయాల అనిపై చేసిన ప్రదర్శనలు అలరించాయి. అనంతరం ముఖ్య అతిథి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 140 మంది ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాలను అందజేసారు.

**51 కోట్ల 30 లక్షల విలువ గల ఆస్తుల పంపిణీ**

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సంఘం పరిధిలోని 433 సంఘాలకు 45 కోట్ల 14 లక్షల 80 వేల రూపాయల విలువ గల బ్యాంకు లింకేజీ రుణం చెక్కు చెక్కును ముఖ్య అతిథి అందించారు, 48 మెప్మా సంఘాలకు 5 కోట్ల 23 లక్షల 50 వేలు విలువ చేసే రుణాలను పంపిణీ చేశారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద 58 కుటీర పరిశ్రమల ఏర్పాటుకు 92 లక్షల 50 వేల రుణాన్ని అందజేశారు. అనంతరం ముఖ్య అతిథి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్ లను పరిశీలించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో ఎంపికైన 9 వినూత్న ఆవిష్కరణలను ముఖ్య అతిథి పరిశీలించి ఆవిష్కర్తలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ప్రిన్సిపాల్ జిల్లా, సెషన్స్ జడ్జి డాక్టర్ డి. హేమంత్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, మహిళ కమిషన్ రాష్ట్ర సభ్యురాలు కటారి రేవతి రావు, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్, డి.సి.పి. ఎం.చేతన, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పంద్రాగస్టు వేడుకలు



**చింతపల్లి,ఆగస్టు15 శాసనసభ న్యూస్:** 78వ స్వాతంత్ర్య దినోత్సవవేడుకల సందర్భంగా ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం జి.గౌరారం చింతపల్లి, కార్యాలయ ఆవరణలో పిఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య జాతీయ జెండాను ఎగురవేశారు .ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ శ్రీ నల్ల సుధాకర్ రెడ్డి,డైరెక్టర్లు ఎస్. రామరాజు, బి.లక్ష్మయ్య,ఎస్.లక్ష్మమ్మ,ఇ. మల్లేష్,ఆర్. మధు,టి. పాపయ్య,వి.శ్రీను, చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి,మాజీఎంపిటిసి సదానందం,కోఆప్షన్ జహంగీర్, మాజీ కోఆప్షన్ రియాజ్ పాష, మాజీవార్డు మెంబర్లు ఎండి.సిద్దక్ బాబా,మాజీ ఉప సర్పంచ్ సలీం,గోవిందు గిరి,గోవిందు రవి,రైతు సోదరులు, కార్యదర్శి ఎం. రాజశేఖర్ రెడ్డి,సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## భట్టి మాటలు - వట్టి మాటలు...

**అన్నింటికీ గత ప్రభుత్వాలే కారణమా?**

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**

**జగిత్యాల :** జగిత్యాల జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో వరుసగా జరుగుతున్న విద్యార్థుల అస్వస్థత పై మంగళవారం పెద్దపూర్ గురుకుల పాఠశాలను సందర్శించిన అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు వట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యల లాగా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యమ్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలు ఈ స్థితిలో ఉండడానికి గత ప్రభుత్వాల వైఫల్యమే కారణమని అధికారంలోకి వచ్చినాక తొమ్మిది నెలల తర్వాత కూడా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.గత ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయడంలో విఫలం చెందినందువలనే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్న విషయం బట్టి విక్రమార్క మర్చిపోకూడదు అన్నారు. తొమ్మిది నెలల తర్వాత కూడా గురుకుల పాఠశాలల విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని పౌష్టిక ఆహారం కనీస వసతుల లేమి వల్లనే విద్యార్థులు అస్వస్థతకు గురి అవుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయక అన్నింటికీ గత ప్రభుత్వాలే కారణం అని కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్ళదీస్తున్నదని దుయ్యబట్టారు.పెద్దాపూర్ ఘటన మరవక ముందే గొల్లపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో ఐదుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురికావడం ప్రభుత్వం అందించే మెనూలో నాసిరకం పప్పులు, పురుగులు పట్టిన బియ్యము, పాకురు పట్టిన వాటర్ ట్యాంకులు, స్నానాలు గదులు, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండడమే ఇందుకు కారణమని దీనివల్ల విద్యార్థులు అంటువ్యాధుల బారిన పడి అస్వస్థతకు గురైతే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. మంత్రులు,ఎమ్మెల్యేలు ఎలాంటి ఆహారం తింటున్నారో అలాంటి ఆహార పదార్థలను విద్యార్థులకు అందించి నవ భారత నిర్మాణానికి పునాదులు వేసేలా విద్యార్థులను ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని సత్యమ్ డిమాండ్ చేశారు..

## టిపిసిసి కోఆర్డినేటర్‌గా సల్మాన్ ఖాన్ నియమకం

**జగిత్యాల :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కో ఆర్డినేటర్ గా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన సల్మాన్ ఖాన్ నియామకమయ్యారు.. ఈ మేరకు టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. సల్మాన్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తనకు అప్పగించిన భాద్యతలను విజయవంతంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సల్మాన్ ఖాన్ ఆన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు సల్మాన్ కృతజ్ఞతలు తెలిపారు.

## సీతారామ ప్రాజెక్ట్ ఫేజ్ వన్‌ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి..

**ఖమ్మం :** అశ్వాపురం మండలంలోని గురువారం సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ ఫేస్ వన్ లను రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పంపు హౌస్ ఫేస్ వన్ ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.అనంతరం పంప్ హౌస్ ను పరిశీలించి పూజలు చేసి సీతారామ నీటి పరవళ్లను సందర్శించి భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ఖమ్మం, నల్గొండ జిల్లాలు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకమని ఎప్పుడూ ఇక్కడ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తూ ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని అభివృద్ధి కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని పరిపాలనలో రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉంటారని అన్నారు. ఈ సీతారామ కెనాల్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని దీని ద్వారా ఖమ్మం జిల్లా అంతటా పంటలతో సస్యశ్యామలమవుతుందని అన్నారు. అనుకున్నదే తడవుగా రాష్ట్రమంతటా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు పథకాలని ప్రారంభించి ఖచ్చితంగా అమలు చేస్తూ ప్రజలందరికీ సుభిక్షమైన పరిపాలనందిస్తామని అన్నారు. అనంతరం అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రికి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రశాంత్ పటేల్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

**తాండూర్ :** తాండూర్ మండలంలో గురువారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు జరిగాయి.ఉదయం నుండే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకై చిన్న పెద్ద తేడా లేకుండా సమయాత్తం అవడం కనిపించింది. ఈ సందర్భంగా పలు పాఠశాలల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు దేశభక్తి నినాదాలతో హోరెత్తించారు.స్వాతంత్ర్యం సిద్ధించి 78 సంవత్సరాలు కావస్తున్నందున ఒకింత నూతన ఉత్సాహంతో సంబరాలు జరుపుకోవడం మనకు కనిపించింది. అదేవిధంగా పలు కార్యాలయాల్లో సైతం జెండాలు ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో డిఐఈఓ అంజయ్య జెండా ఆవిష్కరణ చేయగా తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సిఐ కుమారస్వామి, తాండూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై కిరణ్ కుమార్,తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఇమ్రాన్ ఖాన్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో దత్తుమూర్తి,తాండూర్ ఐబి చౌరస్తాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా, తాండూర్ ప్రాథమిక ఆసుపత్రి లో వైద్యధికారి ఝాన్సీ రాణి,ఎంఈఓ కార్యాలయంలో వాసాల ప్రభాకర్,విద్యా భారతి పాఠశాలలో సురభి ఆగమరావు,సురభి శరత్ కుమార్,మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అగ్రికల్చర్ ఆఫీసర్ కిరణ్మయిలు,తాండూర్ మండల్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడు జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏమర్వో మాట్లాడుతూ అందరూ దేశభక్తుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం అని అన్నారు. ప్రతి ఒక్కరు దేశభక్తిని అమర్చుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ అనిల్ కుమార్, సూపర్ డెంట్ ఇన్చార్జ్ గిరి, ఏపీవో నందకుమార్, ఏపీఎం

## రుణమాఫీ కోసం మరో డ్రైవ్

**నిజామాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రైతు రుణాలు మాఫీ చేస్తుంది. ఇప్పటికే రెండు విడతల్లో రూ.1.50 లక్షలు వరకు రుణాలు మాఫీ చేసింది. మూడో విడతలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయనున్నారు. అయితే కొందరు రైతులు తమ రుణాలు మాఫీ కాలేదని ఫిర్యాదు చేస్తున్నారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని వారికి కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్హులై ఉండి రుణమాఫీ కాని వారి కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆధార్, పాస్ బుక్ లలో పేర్లు మార్పులు, కుటుంబ సభ్యుల మధ్య పంపకాలు కారణాలతో పలువురికి రుణమాఫీ కాలేదని మంత్రి అభిప్రాయపడ్డారు. రైతులు ఆందోళనకు గురికావొద్దని, అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అవుతుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం జులై 18న రైతు రుణమాఫీని ప్రారంభించింది. మె?త్తం మూడు విడతల్లో మాఫీ చేస్తుంది. ఇప్పటికే రెండు విడతల్లో రూ. లక్షన్నర రుణాలు మాఫీ చేసింది. ఆగస్టు 15న మూడో విడతగా రూ. లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేయనుంది. మూడో విడత రుణమాఫీ లిస్ట్ ను అధికారులు విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించి లిస్ట్ ను రైతులు వెబ్ సైట్ లో చెక్ చేసుకోవచ్చు. ఒకవేళ లిస్ట్ విడుదల చేయకపోతే సంబంధిత ఏఈఓలను సంప్రదించాలని రైతులకు సూచించారు. రెండు విడతల్లో కలిపి 18 లక్షల మంది రైతుల రుణాలు మాఫీ చేశామన్నారు. ఇంకా అర్హులైన రైతులుంటే రుణమాఫీ చేస్తామన్నారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతులకు త్వరలోనే పరిష్కారం చూపుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల తెలిపారు. ఇక తొలివిడత రూ. 6,098 కోట్లతో 11.42 లక్షల మంది రైతులకు రూ.లక్ష వరకు రుణాలు మాఫీ చేసింది ప్రభుత్వం. రెండో విడత రూ.6,500 కోట్లతో 7 లక్షల మందికి లక్షన్నర వరకు రుణమాఫీ చేసింది.రుణమాఫీ మూడో విడత కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా వైరాలో నిర్వహించనున్నారు. ఈ వేదికపై నుంచే రూ.2 లక్షల వరకు రుణాలున్న రైతుల అకౌంట్లలోకి నిధులు జమ చేయనున్నారు. ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రక్రియను పూర్తి చేశారు.రుణమాఫీ కాని వారు తమకు కాల్ చేయాలని బీఆర్ఎస్ కాల్ సెంటర్ నిర్వహిస్తోందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఇదేదో పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు చేస్తే రైతుల ఆత్మహత్యలు తగ్గేవని కాంగ్రెస్ కౌంటర్ ఇస్తుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బీమా ఎగ్గొట్టిందని, సాంకేతిక కారణాల సాకుతో 3 లక్షల మంది రైతులకు రుణామాఫీ చేయలేదని విమర్శలు చేస్తున్నారు.

## సిద్దిపేట సీపీ కార్యాలయంలో జెండా వందనం

**పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశానుసారం**

**అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డ జాతీయ జెండాను ఆవిష్కరించారు..**

**సిద్దిపేట :** పెద్ద కోడూరు గ్రామ శివారు సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో అడిషనల్ డీసీపీ రామచంద్రరావు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భారతదేశమంతటా ఈరోజు ఆనందంగా జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని మనం ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాసంత్రం సిద్ధించిందని స్వాతంత్ర్య వచ్చిన స్వయం పాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని మనము కూడా ఎల్లవేళలా ప్రజలకు అందు బాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందిస్తామని తెలిపారు. సిద్దిపేట డిగ్రీ కాలేజ్ పెరేడ్ గ్రౌండ్ లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల ధన, మాన ప్రాణాలను కాపాడటం లో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎందరో వీర జవాన్లు ఉగ్రవాదులు, తీవ్రవాదులు మరియు ఇతర సంఘ విద్రోహ శక్తులతో పోరాడి వారి ప్రాణాలను త్యాగం చేసినారు. పోలీస్ జవాన్లు నిర్వహించే మీకు మేమున్నామని భరోసా ఇస్తూ, సిద్ధిపేట పోలీసులు ప్రదర్శిస్తున్న ఈ కవాతు మనకు నిదర్శనం, సిద్దిపేట రిజర్వ్ ఇన్స్ స్పెక్టరు పూర్ణచందర్ నేతృత్వంలో చక్కని క్రమశిక్షణతో తమ అడుగులలో అడుగులు వేస్తూ చేతులను చక్కగా ఊపుతూ వారి బుజ బలాన్ని ప్రదర్శించినారు. తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా పేరు పొందినది. పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల



ఆదరాభిమానాలు చూరగొనడం జరుగుతుంది. ప్రతి గ్రామానికి గ్రామ పోలీస్ అధికారిని కేటాయించి పరిష్కరించదగిన చిన్న చిన్న సమస్యలను గుర్తించి గ్రామములోనే ప్రజల సహకారంతో పరిష్కరిస్తున్నారు. ఆకట్టుకున్న పోలీస్ స్టాల్ మంత్రి స్వయంగా యాంటీ డ్రగ్స్ వ్యతిరేకంగా సెల్ఫీ దిగారు, మరియు పోలీస్ కళాబృందం మూఢనమ్మకాలపై ప్రదర్శించిన నాటకాన్ని తిలకించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ ని పరిశీలించారు. షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. షీ టీమ్ ఫిర్యాదుల బాక్స్ జిల్లా మొత్తం ఏర్పాటు చేయాలని సూచించారు.

## అంబేద్కర్ భవన్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కమాన్ పూర్ :** రామగుండం కార్పొరేషన్ గోదావరిఖని లోని అంబేద్కర్ భవన్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడు కలను పురస్కరించుకొని, పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో , గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, స్థలం లో,ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నా తరి రాయ మల్లు తోపాటు, ట్రస్ట్ లీగల్ అడ్వైజర్ గొర్రె రమేష్, ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ బొంకూరి మధు, ట్రస్ట్ కోఆర్డినేటర్ మైస రాజేష్, వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ పెగడపల్లి నారాయణ, మంథని మండల కన్వీనర్ కాసిపేట పోచం తోపాటు పలువురు పాల్గొన్నారు,

# బిజినెస్

## వోల్టా, ఓహెచ్‌ఎమ్ ఆటోమోటివ్ భాగస్వామ్యం




హైదరాబాద్: వోల్టా, రైడ్ బుకింగ్ యాప్ వ్యవస్థాపకుడు షషికాంత్ కనపర్తి మరియు సిఇఒ రాజా విక్రమ్ నేతృత్వంలోని వినూత్న రైడ్-హైలింగ్ యాప్ ,ఓహెచ్‌ఎమ్ ఆటోమోటివ్‌తో కలిసి కొత్త వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా అందరికీ విలాసవంతమైన, సౌకర్యవంతమైన, పర్యావరణ అనుకూల రవాణా సేవలను అందించడంలో ముందడుగు వేసింది. ముఖ్యంగా, ఎయిర్‌పోర్ట్‌కి కేవలం ?799 నుండి ప్రారంభం అయ్యే రైడ్‌లు అందుబాటులో ఉన్నాయి. అదనంగా, వోల్టా మరియు ఓహెచ్‌ఎమ్ నగరంలో సులభమైన స్థానిక రైడ్‌లను కూడా అందించనున్నాయి.. నిర్మల్ రెడ్డి మరియు కరుణాకర్ రెడ్డి నేతృత్వంలోని ఓహెచ్‌ఎమ్ ఆటోమోటివ్, జిఎమ్‌ఆర్ అనుమతించిన ఎయిర్‌పోర్ట్ సిటీ సేవల కోసం, మరియు అంతర్గత నగర రవాణా కోసం ఓహెచ్‌ఎమ్ ఎలక్ట్రిక్ క్యాబ్‌లను ప్రారంభించింది. 600 కంటే ఎక్కువ వాహనాలతో, ఓహెచ్‌ఎమ్ పర్యావరణ హిత రవాణా పరిష్కారాలను అందించడంలో ముందుంది. ఈ ఎలక్ట్రిక్ క్యాబ్‌లు సౌకర్యవంతమైన సీట్లు, శుభ్రమైన వాతావరణంతో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, ప్రయాణికులకు సేవలను అందిస్తున్నాము. ఈ భాగస్వామ్యం హైదరాబాద్ లో రవాణా విధానంలో మార్పు తీసుకురాగలదు. వోల్టా మరియు ఓహెచ్‌ఎమ్ కలిసి అందించే ప్రయాణాలు సౌకర్యం మరియు విలాసం గా మాత్రమే కాకుండా, పర్యావరణానికి అనుకూలంగా ఉంటాయి. అందుబాటు పై కేంద్రీకరిస్తూ, ప్రయాణికులు ఇప్పుడు అధిక ఖర్చు లేకుండా నాణ్యమైన ప్రయాణాన్ని అనుభవించవచ్చు. 'హైదరాబాద్ రవాణా రంగంలో కొత్త మార్పునీ తీసుకురావడమే మా లక్ష్యం. ఎయిర్‌పోర్ట్ రైడ్‌లు కేవలం ?799 నుండి అందుబాటులోకి తెచ్చినందుకు ఆనందంగా ఉంది' అని వోల్టా స్థాపకుడు షషికాంత్ కనపర్తి తెలిపారు.

## బీటెక్ ఫ్రెషర్స్‌కు నెలకు రూ.20 వేల జీతం కూడా దండగే




ప్రముఖ ఐటీ సంస్థల్లో ఒకటైన కాగ్నిజెంట్‌పై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాగ్నిజెంట్ సంస్థ భారీ సంఖ్యలో ఫ్రెషర్స్‌ను తీసుకునే పనిలో ఉంది. ఇందుకు సంబంధించిన రిక్రూట్ మెంట్ క్యాంపెయిన్ కూడా నడుస్తోంది. బీటెక్ పూర్తి చేసుకున్న ఫ్రెషర్స్‌కు సంవత్సరానికి రెండున్నర లక్షల జీతం ఇవ్వాలని కాగ్నిజెంట్ డిసైడ్ అయింది. అంటే.. కాగ్నిజెంట్ సంస్థలో జాయిన్ అయ్యే ఫ్రెషర్‌కు నెలకు 20 వేల జీతం ఇస్తారనమాట. ఈ శాలరీ ప్యాకేజీపై నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. డ్రైవర్లు ఇంత కంటే ఎక్కువ సంపాదిస్తున్నారని కొందరు నెటిజన్లు కామెంట్ చేస్తున్న పరిస్థితి. కాగ్నిజెంట్ ఆఫర్ చేసిన ఈ శాలరీ ప్యాకేజీని బెంగళూరుకు చెందిన ఒక ఔత్సాహిక పారిశ్రామికవేత్త సమర్థించారు. 1811 ల్యాబ్స్ ఫౌండర్ అయిన వాత్సల్ సంఘ్వి కాగ్నిజెంట్ శాలరీ ప్యాకేజీని వెనకేసుకొచ్చారు. అసలు ఫ్రెషర్స్‌కు నెలకు 20 వేలు ఇవ్వడం కూడా దండగ అని ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో దుమారం రేపుతున్నాయి. ఫ్రెషర్స్‌లో అసలు ఏమాత్రం స్కిల్స్ ఉండటం లేదని, చాలామందికి అసలు ప్రొఫెషనల్‌గా కమ్యునికేట్ అవడమే తెలియదని ఆయన చెప్పారు. కోడ్ రాయడం రాదని, ఎక్కువ మంది ఫ్రెషర్స్‌కు అసలు ప్రొఫెషనల్‌గా ప్రవర్తించడమే తెలియదని సంఘ్వి వ్యాఖ్యానించారు.

# విజయ్ సేల్స్ ఫ్రీడమ్ సేల్‌లో కళ్లుచెదిరే ఆఫర్లు




స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చాలా కంపెనీలు ఫ్రీడమ్ సేల్స్ ద్వారా వినియోగదారులకు ప్రత్యేక తగ్గింపులను అందిస్తున్నాయి. ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఈ-కామర్స్ సైట్స్‌లో ఫ్రీడమ్ సేల్స్ ముగియగా ప్రస్తుతం ఆఫ్‌లైన్ స్టోర్స్‌లో ఫ్రీడమ్ సేల్స్ ఊపందుకున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ విజయ్ సేల్స్ తన మెగా ఫ్రీడమ్ సేల్‌ను ప్రారంభించింది, ఆడియో పెరిఫెరల్స్, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లపై డిస్కౌంట్లను అందిస్తోంది. విజయ్ సేల్స్‌లో ఉన్న ప్రతి ఉత్పత్తిపై ప్రత్యేక తగ్గింపు అందిస్తామని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్స్ ప్రత్యేక ఆఫర్లను విజయ్ సేల్స్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో విజయ్ సేల్స్ ఫ్రీడమ్ సేల్ గురించి వివరాలను తెలుసుకుందాం. లండన్ ఆధారిత ఫోన్ తయారీ సంస్థ నథింగ్ ఇటీవల సీఎంఎఫ్ ఫోన్ 1 పేరుతో కొత్త ఫోన్‌ను విడుదల చేసింది. మీడియా టెక్ డైమెన్సిటీ 2500 చిప్‌సెట్ ద్వారా పని చేసే ఈ ఫోన్‌పై ఫ్రీడమ్ సేల్ ప్రత్యేక తగ్గింపులను అందిస్తుంది. సీఎంఎఫ్ ఫోన్ 1 6.7-అంగుళాల 120 హెచ్‌జెడ్ ఎమోఎల్‌ఈడీ స్క్రీన్‌తో వస్తుంది. ఆండ్రాయిడ్ 14 ఆధారంగా పనిచేసే ఈ ఫోన్ ప్రస్తుతం విజయ్ సేల్స్‌లో రూ. 15,999కి అందుబాటులో ఉంది. అయితే మీరు వన్ కార్డు ఈఎంఐ ద్వారా కొనుగోలు చేస్తే రూ. 1,000 తగ్గింపును పొందవచ్చు. అలాగే యస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్, ఫెడరల్ కార్డ్ హెూల్డర్‌లు 5 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు. ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్ ఆర్‌బీ కార్డ్ హెూల్డర్‌లకు 7.5 శాతం తగ్గింపును కూడా అందిస్తుంది. ఈ ఫోన్‌ను 2024 జనవరిలో వన్ ప్లస్ ప్రారంభించింది. స్నాప్ డ్రాగ్ జెన్ 2 చిప్‌సెట్ ఆధారంగా పని చేసే ఈ ఫోన్ 6.78-అంగుళాల ఫుల్ హెచ్‌డీ ఎమోఎల్‌ఈడీ స్క్రీన్‌తో పని చేస్తుంది. ఈ ఫోన్ 8 జీబీ ం 256 జీబీ వేరియంట్‌ను రూ. 41,999కి కొనుగోలు చేయవచ్చు. అయితే ఐసీఐసీ కార్డ్ హెూల్డర్లు ఈఎంఐ లావాదే వీలపై రూ. 2,000 తగ్గింపును పొందవచ్చు. విజయ్ సేల్స్ కూడా వన్ ప్లస్ ఈఎంఐ, హెచ్‌ఎస్‌బీసీ క్రెడిట్ కార్డ్ ఈఎంఐ లావాదేవీలపై 5 శాతం మరియు 7.5 శాతం తగ్గింపును అం దిస్తోంది. ఫ్లిప్ కార్ట్ మాదిరిగానే విజయ్ సేల్స్ కూడా ఐఫోన్ 15ని తగ్గింపు ధరకు అందిస్తోంది. ఐఫోన్ 15 బేస్ వేరియంట్ 128 జీబీ ర్యామ్‌తో వచ్చే 6.1-అంగుళాల ఓఎల్‌ఈడీ స్క్రీన్‌తో వస్తుంది. 48 ఎంపీ ప్రైమరీ కెమెరాతో వచ్చే ఈ ఫోన్‌ను ఐసీఐసీఐ బ్యాంక్, %హదీ×% క్రెడిట్ కార్డ్‌తో కొనుగోలు చేస్తే రూ. 4,000 తగ్గింపు పొందవచ్చు. అలాగే హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌ఎస్‌బీసీ బ్యాంక్, ఆర్‌బీఎల్ కార్డ్ వినియోగదారులు ఈఎంఐ లావాదేవీలపై 7.5 శాతం తగ్గింపును పొందవచ్చు. అలాగే వన్ కార్డు, యస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్, ఫెడరల్ కార్డ్ హెూల్డర్‌లు 5 శాతం తగ్గింపును పొందవచ్చు.

# ఐటీ షేర్లు ఆదుకున్నాయ్



ఐటీ షేర్లు పరుగులు తీయడంతో రెండు రోజుల వరుస నష్టాల నుంచి దేశీయ సూచీలు కోలుకున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోతలు సెప్టెంబరులో ప్రారంభం కావచ్చన్న అంచనాలతో, అంతర్జాతీయ సంకేతాలు సానుకూలంగా మారాయి. దేశీయంగా ద్రవ్యోల్బణం తగ్గడమూ కలిసొచ్చింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 3 పైసలు పెరిగి 83.94 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 0.59% లాభంతో 81.17 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో సియోల్, టోక్యో లాభపడగా, షాంఘై, హాంకాంగ్ నష్టపోయాయి. ఐరోపా సూచీలు లాభాల్లో ట్రేడయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 109 పాయింట్ల (క్రితం ముగింపు 78,956.03) లాభంతో 79,065.22 వద్ద ప్రారంభమైంది. రోజంతా పరిమిత శ్రేణిలో కదలాడిన సూచీ 79,228.94 వద్ద గరిష్ఠాన్ని నమోదుచేసింది. చివరకు 149.85 పాయింట్ల లాభంతో 79,105.88 వద్ద ముగిసింది. నిఫ్టీ 4.75 పాయిం ట్లు పెరిగి 24,143.75 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 24,099.70-24,196.50 పాయింట్ల మధ్య కదలాడింది. సెన్సెక్స్ 30 షేర్లలో 15 లాభపడ్డాయి. టీసీఎస్ 2.30%, హెచ్‌సీఎల్ టెక్ 2.09%, ఇన్ఫోసిస్ 1.44%, టెక్ మహీంద్రా 1.41%, ఎం అండ్ ఎం 1.02%, భారతీ ఎయిర్‌టెల్ 0.83% రాణించాయి. అల్ట్రాటెక్ 2.37%, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ 1.93%, టాటా స్టీల్ 1.81%, అదానీ పోర్ట్స్ 1.48%, బజాజ్ ఫిన్‌సర్వ్ 0.98%, పవర్‌గ్రిడ్ 0.97% నష్టపోయాయి. రంగాల వారీ సూచీల్లో.. ఐటీ 1.41%, టెక్ 1.33%, మన్నికైన వినిమయ వస్తువులు 0.13%, వినియోగ 0.09% పెరిగాయి. కమొడిటీస్, ఇంధన, టెలికాం, యుటిలిటీస్, లోహ, విద్యుత్, స్థిరాస్తి, సేవలు నీరసించాయి. బీఎస్‌ఈలో 1442 షేర్లు లాభాల్లో ముగియగా, 2485 స్క్రిప్‌లు నష్టపోయాయి. 109 షేర్లలో ఎటువంటి మార్పు లేదు.

# ఆ టోర్నీ నుంచి రోహిత్, కోహ్లీ ఔట్




పురుషుల సెలక్షన్ కమిటీ బుధవారం దులీప్ ట్రోఫీ 2024-25 తొలి రౌండ్‌కు జట్లను ప్రకటించింది. దులీప్ ట్రోఫీ అనేది రెడ్ బాల్ ఫార్మాట్ క్రికెట్.అటువంటి పరిస్థితిలో, యువ, వర్ధమాన ప్రతిభావంతులతో సహా అంతర్జాతీయ సర్క్యూట్‌లోని అత్యుత్తమ ఆటగాళ్ళు ఉన్నత స్థాయిలో ఒకరితో ఒకరు పోటీపడటం కనిపిస్తుంది. పురుషుల సెలక్షన్ కమిటీ బుధవారం దులీప్ ట్రోఫీ 2024-25 తొలి రౌండ్‌కు జట్లను ప్రకటించింది. దులీప్ ట్రోఫీ అనేది రెడ్ బాల్ ఫార్మాట్ క్రికెట్. అటువంటి పరిస్థితిలో, యువ, వర్ధమాన ప్రతిభావంతులతో సహా అంతర్జాతీయ సర్క్యూట్‌లోని అత్యుత్తమ ఆటగాళ్ళు ఉన్నత స్థాయిలో ఒకరితో ఒకరు పోటీపడటం కనిపిస్తుంది. టోర్నమెంట్ సెప్టెంబర్ 5, 2024 నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియంలో ప్రారంభం కానుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తొలి రౌండ్ నుంచి తప్పుకున్నారు. ఇద్దరూ రెండో రౌండ్ నుంచి పాల్గొనవచ్చు. టీమ్: శుభమన్ గిల్ (కెప్టెన్), మయాంక్ అగర్వాల్, ర్యాన్ పరాగ్, ధ్రువ్ జురెల్, కెఎల్ రాహుల్, తిలక్ వర్మ, శివమ్ దూబే, తనుష్ కొటియన్, కుల్దీప్ యాదవ్, ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్, విద్వాత్ కవరప్ప, కుమార్ కుశాగ్రా , శాశ్వత్ రావత్. టీమ్ దీ: అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్, రిషబ్ పంత్, ముషీర్ ఖాన్, నితీష్ కుమార్ రెడ్డిలి, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, మహమ్మద్ సిరాజ్, యశ్ దయాల్, ముఖేష్ కుమార్, రాహుల్ చాహర్, ఆర్ సాయి కిషోర్, మోహిత్ అవస్తి , ఎన్ జగదీషన్ (వికెట్ కీపర్). టీమ్ జ: రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పాటిదార్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్, బాబా ఇందర్‌జీత్, హృతిక్ షౌకీన్, మానవ్ సుతార్, ఉమ్రాన్ మాలిక్, విశాక్ విజయ్‌కుమార్, అన్షుల్ ఖంబోజ్, హిమాన్షు మర్కండే, హిమాన్షు మర్కండే, (వికెట్ కీపర్), సందీప్ వారియర్.

# ఆ విషయంలో హిట్‌మ్యాన్ దూకుడు



ఐసీసీ వన్డే బ్యాట్స్‌మెన్ తాజా ర్యాంకింగ్స్‌లో భారత కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతాలు చేశాడు. అతను భారత క్రికెట్‌లో ప్రస్తుత నంబర్-1 వన్డే బ్యాట్స్‌మెన్‌గా మారాడు. యంగ్ స్టార్ శుభ్‌మన్ గిల్‌ను వదిలి ఈ స్థానం సాధించాడు. రోహిత్ శర్మ వెనుక విరాట్ కోహ్లీ కూడా ఉన్నాడు. అసలైన, రోహిత్ శర్మ తన సహచర బ్యాట్స్‌మెన్ శుభ్‌మన్ గిల్ నుంచి రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. హిట్‌మ్యాన్ ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో ప్రపంచ నంబర్ టూ బ్యాట్స్‌మెన్‌గా మారాడు. గిల్ మూడో స్థానానికి పడిపోయాడు. పాకిస్థాన్ స్టార్ బ్యాట్స్‌మెన్ బాబర్ అజామ్ మొదటి స్థానంలో కొనసాగుతున్నాడు. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో రోహిత్ శర్మ నంబర్-2కు చేరుకోగానే బాబర్ అజామ్ స్థానానికి ముప్పు ఏర్పడింది. వన్డేల్లో ఐసీసీ బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో రోహిత్ శర్మ ఒక స్థానం ఎగబాకి రెండో స్థానానికి చేరుకున్నాడు. భారత కెప్టెన్ కూడా బాబర్ అజామ్ టాప్ ర్యాంకింగ్‌కు చేరువయ్యాడు. అతను బాబర్ అజామ్ 824 పాయింట్ల కంటే 59 పాయింట్లు మాత్రమే వెనుకబడి ఉన్నాడు. భారత యువ బ్యాట్స్‌మెన్ శుభ్‌మన్ గిల్ మూడో స్థానానికి దిగజారగా, విరాట్ కోహ్లీ ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానంలో ఉన్నాడు. శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో రోహిత్ అద్భుత ప్రదర్శన చేశాడు. అయితే ఈ మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 0-2తో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. 37 ఏళ్ల రోహిత్ 3 మ్యాచ్‌ల్లో 52.33 సగటు,141.44 స్ట్రైక్ రేట్‌తో 157 పరుగులు చేశాడు. ఇందులో రెండు అర్ధ సెంచరీలు ఉన్నాయి. అతను మూడు మ్యాచ్‌లలో అద్భుతమైన ఫామ్‌లో కనిపించాడు. కానీ, అతని పరుగులను ట్రిపుల్ డిజిట్‌లుగా మార్చలేకపోయాడు. అతని అత్యుత్తమ స్కోరు 64 పరుగులు.

# స్పోర్ట్స్

## టీమిండియాకు గుడ్ న్యూస్



టీమిండియా కొత్త హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తనకు కావల సిన వారిని నాకు కావాల్సిన పొజిషన్‌లో నియమించుకుం టున్నాడు. ప్రతి ఒక్క చోటా తన మాట నెగ్గాలని పట్టుబడుతుఎన్నాడు మరోసారి అతను తన పంతం నెగ్గించుకున్నాడు. దక్షిణాఫ్రికా మాజీ ఫాస్ట్ బౌలర్ మోర్నే మోర్కెల్ విషయంలో అతడి మాటనే ఎవరికి బీసీసీఐ అంగీకరించింది. మోర్నే మోర్కెల్ సెప్టెంబర్ 1 నుంచి భారత పురుషుల క్రికెట్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా నియమితులయ్యారు. సెప్టెంబర్ 19న బంగ్లాదేశ్‌తో జరిగే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ అతని మొదటి టాస్క్. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో మోర్కెల్ తిరిగి కలుసుకున్నాడు. ఇతను గంభీర్‌కు మాజీ %ఖూా% సహచరుడు. భారత క్రికెట్ జట్టుకు కొత్త బౌలింగ్ కోచ్‌గా మోర్నే మోర్కెల్‌ను నియమించామని బీసీసీఐ సెక్రటరీ జై షా చెప్పారు. ఇండియన్ జట్టుకు గంభీర్‌ను హెడ్ కోచ్‌గా నియమించినప్పటి నుంచి మోర్కెల్‌ను కోచ్‌గా నియమిస్తారనే వార్తలు చాలా కాలంగా వస్తున్నాయి. మోర్కెల్ ఇప్పుడు పరస్ మహంబ్రే స్థానంలో బౌలింగ్ కోచ్‌గా వచ్చాడు. దాదాపు పది సంవత్సరాల తర్వాత భారత క్రికెట్ బోర్డు మళ్ళీ విదేశీ కోచ్‌ను తీసుకుంది. దీనికి ముందు డంకన్ ఫ్లెచర్ భారత జట్టుకు కోచ్‌గా ఉండేవారు. మోర్కెల్ గతంలో పాకిస్తాన్క్రికెట్ జట్టుకు కూడా కోచ్‌గా ఉన్నారు. 2023లో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో బాబర్ ఆజమ్ నాయకత్వంలోని పాకిస్తాన్ జట్టుకు ఆయన కోచ్‌గా వ్యవహరించారు. అయితే, ఆయన అగ్రిమెంట్ ముగియడానికి కొన్ని నెలల ముందే పాకిస్తాన్క్రికెట్ బోర్డుతో విడిపోయారు. మోర్కెల్ కోచ్‌గా ఉన్నప్పుడు పాకిస్తాన్ జట్టు సెమీ ఫైనల్‌కు చేరుకోలేకపోయింది. పాయింట్స్ టేబుల్‌లో ఆరవ స్థానంలో నిలిచింది. ఇక, ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోని లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు గంభీర్‌తో కలిసి మోర్కెల్ కోచ్‌గా ఉన్నారు. గౌతమ్ గంభీర్ రెండేళ్ల క్రితం లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా తన బాధ్యతలను విడిచిపెట్టగా, మోర్నే మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా కొనసాగాడు. మోర్కెల్ ప్రధాన కోచ్ జస్టిన్ లాంగర్‌తో సహకరించాడు. మయాంక్ యాదవ్ వంటి యువ ప్రతిభను అభివృద్ధి చేయడంలో సహాయం చేశాడు. అతను నమీబియా, దర్బన్ సూపర్ జెయింట్స్, న్యూజిలాండ్ మహిళల జట్టుకు కూడా కోచ్‌గా ఉన్నాడు.



## ఇండియన్ సీక్వెల్స్.. 500 కోట్లా?

గత నెల ఇదే సమయంలో రిలీజై దారుణమైన డిజాస్టర్‌గా నిలిచింది 'ఇండియన్-2' సినిమా. ముందు నుంచే ఆ సినిమాకు హైప్ తక్కువే ఉంది. సినిమా బాగా ఆలస్యం కావడం, దీనికి తోడు ట్రైలర్ ఇంప్రెసివ్‌గా లేకపోవడంతో బజ్ క్రియేట్ కాలేదు. ఐతే శంకర్ ఏదో ఒక మ్యాజిక్ చేసే ఉంటాడనే ఆశతో థియేటర్లకు వెళ్లిన ప్రేక్షకులకు తల బొప్పి కట్టింది. శంకర్ కెరీర్లోనే అట్టడుగున నిలిచే చిత్రం ఇదే అనడంలో మరో మాట లేదు. ఈ చిత్రం అన్ని భాషల్లో కలిపి వరల్డ్ వైడ్ వంద కోట్ల వసూళ్లు కూడా సాధించలేకపోయింది. దీంతో నిర్మాతల పరిస్థితి ఏంటా అని అందరూ ఆశ్చర్యపోయారు. ఐతే 'ఇండియన్-2' బడ్జెట్ రూ.250 కోట్లని వార్తలు వచ్చాయి. ఐతే దీంతో పాటుగా మూడో పార్ట్ కూడా తీశారు కాబట్టి.. దానికి కూడా కలిపే ఈ బడ్జెట్ అనుకున్నారందరూ. కానీ 'ఇండియన్-2'బీ 'ఇండియన్-3'కి కలిపి శంకర్ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో ఏకంగా రూ.500 కోట్లు ఖర్చు పెట్టించేశారట. సీనియర్ నిర్మాత కాట్రగడ్డ ప్రసాద్ ఓ ఇంటర్వ్యూలో 'ఇండియన్' సీక్వెల్స్ బడ్జెట్ గురించి ఆశ్చర్యపరిచే విషయాలు చెప్పారు. ఈ సినిమా మొదలుపెట్టి పూర్తి చేయడానికి ఆరేళ్లు పట్టిందని.. మధ్యలో క్రేన్ ప్రమాదం జరిగి షూటింగ్ ఆగిపోవడం, బడ్జెట్ హద్దులు దాటిపోవడంతో శంకర్ మీద ఫిర్యాదు చేయడానికి సౌత్ ఇండియన్ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడిగా ఉన్న తననే 'లైకా' అధినేత సుభాస్కరన్ సంప్రదించాడని ప్రసాద్ వెల్లడించారు. అప్పుడు శంకర్‌ను పిలిపించి మాట్లాడామని ప్రసాద్ తెలిపారు. ముందు ఒక బడ్జెట్ అనుకున్నాక.. దాన్ని రూ.230 కోట్లకు పెంచి అగ్రిమెంట్ చేసుకున్నారని.. ఐతే ఆ బడ్జెట్ కూడా సరిపోక ఇంకో రూ.170 కోట్లు ఇచ్చారని.. చివరికి దాన్ని కూడా మించిపోయి ఏకంగా రూ.500 కోట్లు ఖర్చయినట్లు తనకు సమాచారం ఉందని ప్రసాద్ వెల్లడించారు.

## మహారాజ అయ్యింది.. ఇప్పుడు మహారాణి

అసలే అంచనాలు లేకుండా సైలెంట్ కిల్లర్ గా వచ్చి సూపర్ హిట్ సాధించిన మహారాజా తెలుగులోనూ మంచి వసూళ్లు సాధించింది. విజయ్ సేతుపతి సోలో హీరోగా టాలీవుడ్ లో అందుకున్న మొదటి డబ్బింగ్ సక్సెస్ ఇదేనని చెప్పొచ్చు.ప్రపంచవ్యాప్తంగా అన్ని భాషలకు కలిపి వంద కోట్ల గ్రాస్ దాటేసిన ఈ క్రైమ్ కం సస్పెన్స్ థ్రిల్లర్ దర్శకుడు నితిలన్ స్వామినాథన్ తర్వాతి సినిమాకు రంగం సిద్ధమైనట్టుగా చెన్నై టాక్. టైటిల్ మహారాణిగా పెట్టినట్టు సమాచారం. జానర్ మార్చకుండా ఈసారి అంతకు మించి థ్రిల్స్, కట్టిపడేసే కథనంలో స్క్రిప్ట్ సిద్ధం చేసినట్టు వినికిడి.టైటిల్ రోల్ కోసం నయనతారను సంప్రదిస్తే సానుకూలంగా స్పందించినట్టు తెలిసింది. ఫ్యాషన్ స్టూడియోస్ లోనే నిర్మాణం జరగొచ్చని వినికిడి. అయినా మహారాజా హిట్టయ్యిందని మహారాణి అని పెట్టడం కొంచెం వెరైటీగా అనిపిస్తున్నా హిట్ సెంటిమెంట్ ని ఫాలో అవుతూ అలా పెడుతున్నారేమో. ప్రస్తుతం అత్యధిక డిమాండ్ ఉన్న హీరోయిన్లలో ఒకరిగా తమిళ సీమని డామినేట్ చేస్తున్న నయనతార గతంలో ఇలాంటి ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమాలు డోరా, నేత్రికన్ లాంటివి చాలానే చేసింది కానీ అవేవి ఆశించిన స్థాయిలో విజయం అందించలేదు. ఇప్పుడిది ప్యాన్ ఇండియా నిర్మాణం కాబట్టి తప్పులు జరగకపోవచ్చు. అధికారిక ప్రకటన ఇంకా రాలేదు కానీ ప్రాధమికంగా చర్చలు జరిగినట్టు తెలిసింది. మహారాజా అటు నెట్ ఫ్లిక్స్ ఓటిటిలో వచ్చాక వారాల తరబడి ట్రెండింగ్ లో ఉంది. నెల రోజుల తర్వాత కూడా వరల్డ్ వైడ్ టాప్ 10 లో కొనసాగడం విశేషం.






## ఇది క్లిక్ అయితే నానిని అందుకోలేరు

'అష్టాచెమ్మా' అనే చిన్న సినిమాతో ప్రయాణం మొదలుపెట్టి ఇప్పుడు టాలీవుడ్ మిడ్ రేంజ్ స్టార్లలో ఒకడిగా ఒక వెలుగు వెలుగుతున్నాడు నాని. నేచురల్ స్టార్ అనే ట్యాగ్‌కు అతను నూటికి నూరు శాతం న్యాయం చేస్తున్నాడనడంలో సందేహం లేదు.సినిమా సినిమాకూ అతను చూపించే వైవిధ్యం, తన నట కౌశలం గురించి ఎంత చెప్పినా తక్కువే.గత ఏడాది 'దసరా' లాంటి ఊర మాస్ మూవీతో మెప్పించి.. ఈ ఏడాది 'హాయ్ నాన్న' లాంటి క్లాస్ మూవీతోనూ ఆకట్టుకున్నాడు. ఇప్పుడు 'సరిపోదా శనివారం' అనే పక్కా కమర్షియల్ మూవీతో రాబోతున్నాడు. అలా అని ఇందులో కథ పరంగా కొత్తదనం లేదా అంటే అదేమీ కాదు. వైవిధ్యంగా ఉంటూనే మాస్‌ను ఉర్రూతలూగించే సినిమాలా కనిపిస్తోంది 'సరిపోదా శనివారం'. ఈ సినిమా ట్రైలర్ సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఇప్పటికే సినిమా మీద ఉన్న అంచనాలను ట్రైలర్ ఇంకా పెంచేసింది. గత ఏడాది 'దసరా' సినిమాకు వచ్చిన ఓపెనింగ్స్ చూసి టాలీవుడ్ షాకైపోయింది. మిడ్ రేంజ్ స్టార్ల సినిమాలు వేటికీ ఇలాంటి ఓపెనింగ్స్ రాలేదు అప్పటిదాకా. ఐతే సినిమాకు కొంచెం మిక్స్డ్ టాక్ రావడం, తెలంగాణ యాస-కల్చర్ డోస్ ఎక్కువగా ఉండడం వల్ల ఏపీ జనాలు కొంత దీనికి డిస్కనెక్ట్ కావడం వల్ల సినిమాకు లాంగ్ రన్ లేకపోయింది. ఐతే ఇప్పుడు 'సరిపోదా శనివారం' లెక్క వేరు.ప్రాంతీయ భేదాల్లేకుండా అందరూ ఎంజాయ్ చేసే సినిమాలా కనిపిస్తోంది. అలాగే క్లాస్, మాస్ అని తేడా లేకుండా అందరినీ సంతృప్తిపరిచే కంటెంట్ ఇందులో ఉందనిపిస్తోంది. నానికి నెగెటివిటీ అనేది లేకపోవడం, అందరు హీరోల ఫ్యాన్సు అతణ్ని ఆదరించడం పెద్ద ప్లస్. కాబట్టి ట్రైలర్ ఉన్నంత బాగా సినిమా కూడా ఉంటే వసూళ్ల పరంగా అద్భుతాలు చూడొచ్చు.

## శ్రీలీలకు అల్లు అరవింద్ ప్రామిస్



ప్రస్తుతం టాలీవుడ్ హ్యాపెనింగ్ హీరోయిన్లలో శ్రీలీల ఒకరు. తన అందచందాలు, చలాకీ నటన, డ్యాన్సింగ్ టాలెంట్‌తో ఆమె యువతను బాగానే ఆకట్టుకుంది. 'ధమాకా' బ్లాక్‌బస్టర్ కావడంతో శ్రీలీల స్టార్ స్టేటస్ సంపాదించేసింది.ఇప్పటికే ఆమె తెలుగులో అరడజను చిత్రాల్లో నటించేసింది. అందులో సూపర్ స్టార్ మహేష్ బాబు మూవీ 'గుంటూరు కారం' కూడా ఉండడం విశేషం.ఐతే వరుసగా ఫ్లాపులు ఎదురు కావడంతో శ్రీలీల జోరు కాస్త తగ్గినట్లు అనిపించింది కానీ.. తనకు సినిమాల విషయంలో అయితే ఢోకా లేదు. ఉస్తాద్ భగత్ సింగ్, రాబిన్ హుడ్ లాంటి క్రేజీ చిత్రాలు చేతిలో ఉన్నాయి. కొత్తగా రవితేజ సినిమాను కూడా ఒప్పుకుంది. కాగా ఇప్పుడు ఓ ప్రతిష్టాత్మక సంస్థలో శ్రీలీలకు సినిమా కన్ఫమ్ అయింది. అగ్ర నిర్మాత అల్లు అరవింద్ ప్రొడక్షన్ హౌస్ గీతా ఆర్ట్స్‌లో ఆమె నటించబోతోంది. ఈ విషయాన్ని స్వయంగా అల్లు అరవిందే వెల్లడించారు. గీతా ఆర్ట్స్-2 ప్రొడక్షన్లో వచ్చిన కొత్త చిత్రం 'ఆయ్' ప్రమోషనల్ ఈవెంట్‌కు శ్రీలీల హాజరైంది. ఈ సందర్భంగా అల్లు అరవింద్ ఆమెను పక్కన పెట్టుకుని మాట్లాడుతూ.. శ్రీలీలను ఈ ఈవెంట్‌కు పిలవడానికి తమ టీం కాల్ చేస్తే.. గీతా ఆర్ట్స్‌లో సినిమా ఇస్తారనుకుంటే ఈవెంట్‌కు పిలుస్తారా అని జోక్ చేసిందని.. తను చాలా కష్టపడి చాలా దూరం నుంచి ఈ కార్యక్రమానికి వచ్చిందని అరవింద్ చెప్పారు. ఐతే ఈ స్టేజ్ మీదే తనకు చెబుతున్నా అంటూ తమ సంస్థలో రాబోతున్న ఓ సినిమాలో శ్రీలీల ఓ మంచి పాత్ర చేయబోతోందని వెల్లడించారు. అరవింద్ ఇంత ప్రత్యేకంగా చెప్పారంటే బన్నీ సరసన ఏమైనా శ్రీలీల ఛాన్స్ కొట్టేస్తుందేమో చూడాలి.

## ఊహకందని స్థాయిలో ఓజి ఫీవర్



పవన్ కళ్యాణ్ చేయాల్సిన సినిమాల్లో ఆయనతో సహా అభిమానుల ప్రాధాన్య క్రమంలో ముందు వరసలో ఉన్నది ఓజినే. ఫ్యాన్స్ కు దీని గురించి తప్ప వేరే ఆలోచన లేదు. హరిహర వీరమల్లు, ఉస్తాద్ భగత్ సింగ్ సైతం వరసలో ఉన్నప్పటికీ సర్వం ఓజి మయం అనే తరహాలో నామ స్మరణ చేస్తున్నారు. నిన్న జరిగిన సరిపోదా శనివారం ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నిర్మాత డివివి దానయ్య మాట్లాడేందుకు మైకు తీసుకుంటే చెవులు చిల్లులు పడేలా ఓజి నినాదంతో హోరెత్తించారు. వెనుక ఉన్న నానితో పాటు అందరూ నవ్వుతూ షాక్ తిన్నారు తప్పించి అంతకన్నా ఏం చేయలేని పరిస్థితి నెలకొంది. రెండు ఒకటే బ్యానర్ కావడం వల్ల ఇలా అరిచారు అనుకున్నా వేడుకకు వచ్చిన అత్యధిక శాతం జనాల్లో నానితో పాటు పవన్ ఫాలోయర్స్ చాలా ఎక్కువగా ఉన్న విషయం అర్థమైపోయింది. ఓజిలో హీరోయిన్ ప్రియాంక మోహనే కాబట్టి అల్లరి మరింత ఎక్కువయ్యింది. ఆఖరికి ఎస్జె సూర్య మాట్లాడుతున్నా కొందరు వదల్లేదు.ఆయన ఖుషి నాటి జ్ఞాపకాన్ని పంచుకున్నప్పుడు ఒక్కసారిగా సుదర్శన్ థియేటర్ షేక్ అయ్యింది. ఈ లెక్కన రిలీజ్ రోజు ఏపీ డిప్యూటీ సీఎం గారి సినిమాకు ఏ స్థాయిలో ఓపెనింగ్స్ వస్తాయో ఊహించుకోవడం కష్టంగానే ఉంది. ఆ స్థాయిలో రికార్డులు వస్తాయి. కాకపోతే పవన్ కాస్త పాలన వ్యవహారాల నుంచి పక్కకువచ్చి సినిమాల వైపు దృష్టి సారించేందుకు టైం పట్టేలా ఉంది కాబట్టి వెయిటింగ్ టైం ఎక్కువగానే ఉండనుంది.